జన రాజకీయం కోసం...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి- 8 సంచిక - 24

పక్షపత్రిక డిసెంబర్ 16-31, 2017







వేడి కాదు... వెలుగులు కావాలి !




## భవిష్యత్ కార్యాచరణపై సురాజ్య సదస్సులో లోతైన చర్చ, సురాజ్య పరిష్కారాలపై ఏపీ ముఖ్యమంత్రితో జేపీ బృందం భేటీ






# వైద్యం సమాజహితంలో భాగం

వైద్యవృత్తిని స్వప్రయోజనాల కోసం కాకుండా సమాజహితం కోసం ఉపయోగించాలని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ఆంధ్ర వైద్య కళాశాల 95వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించిన ఇనోవిజ్-2017 ఫెస్ట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్యరంగంలో ఎందరో నిష్ణాతుల్ని తీర్చిదిద్దిన ఘనత ఏఎంసీదని, ప్రపంచస్థాయి వైద్యులు, చవకగా మందుల్ని ఉత్పత్తి చేసే కంపెనీలు ఉన్నా కూడా మనదేశంలో కోట్లాదిమంది ప్రజలకు భారం లేకుండా నాణ్యమైన వైద్యసేవలు అందటం లేదని అన్నారు. కేవలం వైద్యసేవలకయ్యే ఖర్చులు భరించలేకే దేశంలో ఏడాదికి 6 కోట్ల మంది పేదలవుతున్నారన్నారు. సగటున రోజుకు 3,500 మంది ఐదేళ్లలోపు చిన్నారులు సరైన వైద్యం అందక మరణిస్తున్నారన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే అందరికీ వైద్యం మనదేశంలో అందని ద్రాక్షలా మారిందన్నారు. ఉన్న బడ్జెట్‌లోనే ఈ పరిస్థితిని మార్చవచ్చని, అందరికీ ఆరోగ్యం అందించే సరైన విధానం వస్తే వైద్యులకు-రోగులకు మధ్య పరస్పర విశ్వాసం కూడా పెరుగుతుందని అన్నారు. అందుకే వృత్తిలో నూతన పోకడలను ఆకళింపు చేసుకుంటుండటంతోపాటు... సరైన ప్రజారోగ్య విధానం కోసం వైద్యవృత్తిలో ఉన్నవారు కూడా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ పీవీ సుధాకర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ సత్యవరప్రసాద్, డాక్టర్ సి.జయరాజ్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ఉత్సవాలు ఆకట్టుకున్నాయి.





మహిళలపై హింసను నిర్మూలించటంపై ఇంటర్నేషనల్ డే సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఎఫ్‌డీఆర్) బృందం

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక

డిసెంబర్ 16-31, 2017 సంపుటి - 8 సంచిక - 24


# కార్టూన్ కార్నర్

## లోపలి పేజీల్లో...


భవిష్యత్ కార్యాచరణపై సురాజ్య .................. 5
జనం కోసం జేపీ సురాజ్య యాత్ర .................. 7
ఆకాంక్షలు - నిస్సహాయతల ప్రజానీకం.......... 12
విశాఖపట్నం జిల్లాలో జేపీ సురాజ్య యాత్ర...... 15
తూర్పు గోదావరి జిల్లాలో ........................ 16
విజయనగరం జిల్లాలో ............................ 17
శ్రీకాకుళం జిల్లాలో.................................. 18
పశ్చిమగోదావరి జిల్లాలో............................ 19
చిత్తూరు జిల్లాలో.................................... 20
అనంతపురం జిల్లాలో................................ 21
నెల్లూరు జిల్లాలో.................................... 22
ప్రకాశం జిల్లాలో.................................... 23
కడప జిల్లాలో........................................ 24
కర్నూలు జిల్లాలో.................................... 25
గుంటూరు జిల్లాలో.................................. 26
కృష్ణా జిల్లాలో........................................ 27
అంతం కాదిది ఆరంభం............................ 28
(మీడియా) 'కీ' కామెంట్లు.......................... 33
సైన్స్ కాంగ్రెస్‌కు సిద్ధమవుతున్న ఓయూ........... 34



## సంపాదక వర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

బండారు రామ్మోహన్‌రావు
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి.కుటుంబరావు


## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.


**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
తులిప్స్ అపార్ట్‌మెంట్స్
6-3-655, ఫ్లాట్ నెం. 407
సివిల్ సప్లయిస్ ఆఫీస్ వెనుక
సోమాజిగూడ, హైదరాబాద్ – 500 082

**ఫోన్ : 040-23310288**
**ఫోన్ / ఫ్యాక్స్ : 040-23311816**

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com


## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311816**

విడి ప్రతి : రు. 10 ,
ఏడాది చందా : రు. 200
మూడేళ్ళ చందా : రు. 500

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836, **SBI** పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

IFSC No: SBIN0020072

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

♦ ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

**బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి**

# వేడి కాదు.. వెలుగులు కావాలి!



తెలుగు రాష్ట్రాలు సహా దేశంలో కీలక రాజకీయ సంభాషణ అవసరమైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'హిందూస్తాన్ టైమ్స్' నాయకత్వ సదస్సులో కొన్ని విషయాల్ని లోతుగా చెప్పే ప్రయత్నం చేశారు. దేశంలో వ్యవస్థాగత మార్పులను తీసుకొస్తున్నామని, ఈ క్రమంలో తమ ప్రభుత్వాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదని, భారీ రాజకీయ మూల్యం చెల్లించేందుకైనా సిద్ధమని ప్రధాని ప్రకటించారు. 2014లో యూపీయే నుంచి ఎన్డీయే అధికారం చేపట్టే సమయంలో ప్రపంచంలో దుర్బలంగా ఉన్న ఐదు దేశాల్లో భారత్ ఒకటి అని చెప్పారు. దేశంలో అనేక విజయగాథలున్నా, వాటిని స్వీకరించకుండా వ్యతిరేక కథనాలపై దృష్టి పెడుతున్నారని డా॥ ఏపీజే అబ్దుల్ కలాంని ఉటంకిస్తూ వాపోయారు. సరే మోదీజీ! యూపీయే ఉపాధిరహిత అభివృద్ధితో భారత్‌ను దుర్బలంగా కొనసాగించింది కాబట్టే ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారు. కానీ నాలుగో ఏడాది కూడా గడచిపోతున్నా.. భారత్ ఇప్పటికీ దుర్బలంగానే ఉంది. ఆర్థికరంగంలో సులభతర వ్యాపారం వంటి వాటిల్లో అంతర్జాతీయ సంస్థల రేటింగ్‌లను మసిపూసి మారేడుకాయ చేయటం, రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోలులో అక్రమాలు వంటి ఆరోపణలను కూడా నేను ఇక్కడ ప్రస్తావించటంలా. కానీ దేశాభివృద్ధికి కీలకమైన రంగాల్లో మనదేశం 50 చెప్పుకోదగిన దేశాల్లో 47-49 స్థానాల్లో ఉంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, నైజీరియాలు లేకపోతే మనది అన్నిట్లో నికరంగా చిట్టచివరి 50వ స్థానమే. దేశంలో చట్టబద్ధపాలన లేదు. తలలకు వెలలు కడుతున్నా, మహిళలపై వేధింపులు పెరుగుతున్నా, రాష్ట్ర ప్రభుత్వాలు నచ్చినట్టు వ్యవహరిస్తున్నా కేంద్రం స్పందించదు. అమాయకులను చావగొట్టి నేరాలను ఒప్పిస్తున్నా పోలీసు వ్యవస్థను బాగుచేయటం లేదు. బలవంతంగా ఒప్పించకపోతే, మనదేశంలో క్రిమినల్ కేసుల్లో శిక్షలు పడేది నూటికి ఆరు నుంచి పదిమందికే అయినా.. ప్రభుత్వం చేయాల్సిన మొట్టమొదటి పని 'చట్టబద్ధపాలన' విషయంలో దేశం యూపీయేలో ఎలా ఉందో మోదీ హయాంలోనూ అలాగే ఉంది. కొన్ని సందర్భాల్లో దిగజారింది కూడా. ఇక భారతదేశాన్ని దుర్బలస్థానంలో నిలబెడుతున్న విద్య, ఆరోగ్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలు, మౌలిక వసతులు వంటి మిగిలినరంగాల్లో వైఫల్యం విషయంలోనూ యూపీయేతో మోదీ ప్రభుత్వం పోటీపడుతోంది. ప్రపంచంలో మరే నాగరిక దేశంలో లేనివిధంగా.. భారత్‌లో 90శాతం ప్రజలకంటే ప్రభుత్వంలోని ఒక చిరుద్యోగి ఎన్నో రెట్లు ఆదాయాన్ని పొందే శక్తిమంతుడు. ప్రజల పన్నుల డబ్బును, వనరులను అంత పెద్దఎత్తున పొందుతున్న ప్రభుత్వోద్యోగులు సరిగా పనిచేస్తే ఈ దేశం ఇలా ఎందుకుంటుంది? స్వతంత్రం వచ్చినప్పుడు జపాన్‌ని మినహాయిస్తే మిగతా అన్ని ఆసియా దేశాలకంటే ముందున్న భారత్.. ఇప్పుడు చైనా, తైవాన్, దక్షిణ కొరియా సహా పలు ఆసియా దేశాల కంటే ఎందుకు వెనుకబడింది? ఆ ప్రభుత్వోద్యోగులు లంచాల్లేకుండా ఒళ్లు వంచి నిజాయతీగా పనిచేసేలా చేసేందుకు 'పౌర సేవల' చట్టం వంటి చర్యలు తీసుకోకుండా.. హక్కుగా అందాల్సిన సేవలకు గతి లేక లంచమిచ్చే ప్రజలకు శిక్ష విధించేలా, ప్రభుత్వోద్యోగులకు మాత్రం రక్షణ కల్పించేలా చట్ట సవరణను తీసుకొస్తారా? విద్య, ఆరోగ్యంలో మనం ఎంత అధ్వాన్నస్థితిలో ఉన్నామో ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినప్పుడు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఎగతాళి చేస్తూ చెప్పినా ప్రభుత్వానికి ఎక్కలేదు. మోదీజీ! మీరు ఎంతో ఆడంబరంగా పాల్గని ప్రసంగించిన హైదరాబాద్ గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సదస్సులో వైద్య ఆరోగ్య రంగంలో అద్భుత వ్యాపారావకాశాల గురించి ఔత్సాహికులు చర్చించుకుంటున్నా.. ఆరోగ్యంలో ప్రభుత్వ వైఫల్యం వల్ల ఏటా 12లక్షలమంది ఐదేళ్లలోపు చిన్నారులు మరణిస్తున్నారు, 6కోట్లమంది పేదలవుతున్నారు అనే ఆలోచన కూడా మీకు తట్టలేదు. మీరు ఎంతో అట్టహాసంగా ఆహ్వానించిన అమెరికా అధ్యక్షుడి కుమార్తె, సలహాదారు ఇవాంకా ట్రంప్ స్వదేశంలో ఆరోగ్యం మీద జీడీపీలో 17శాతం దాకా ఖర్చు పెడుతున్నారు. మనం అంత ఖర్చు చేయనక్కర్లా, అమెరికా నమూనాలోని లోపాల్ని అనుకరించనక్కర్లా, కనీసం 2శాతమన్నా ఆరోగ్యరంగం మీద ఖర్చు చేయాలిగా! ఆరోగ్యరంగాన్ని ఉన్న బడ్జెట్‌లోనే బాగు చేసుకునే అవకాశాలు అదృష్టవశాత్తూ మనకున్నాయి. ఈ పనిచేస్తే భారత్‌లో 2-3కోట్ల కొత్త ఉద్యోగాలు కూడా వస్తాయి. బ్రిటన్ జనాభాలో 5-6శాతం మంది ఆరోగ్యరంగంలో ఉపాధి పొందుతుంటే, మనదేశంలో ఆ సంఖ్య 1శాతం లోపే ఉంది. దేశ జనాభాలో 50శాతానికిపైగా ఆధారపడిన వ్యవసాయరంగంలో ఎగుమతుల్ని దెబ్బకొట్టి, పప్పుదినుసులు, వంటనూనెల దిగుమతుల్ని పెంచటం వల్ల రైతులకు ఏడాదికి రూ.1,40,000 కోట్ల మేర డిమాండ్ పడిపోయింది. చైనాను దాటేస్తాం, అమెరికా తర్వాత మనమే అని చిటికెలు వేస్తూండవచ్చుగానీ.. సుస్థిరాభివృద్ధికి కావలసిన ఏ కీలక ప్రమాణంలోనూ మనం వారికి దరిదాపుల్లో లేము. ఫలితాలెలా ఉన్నా.. అందుకోసం ప్రయత్నం కూడా లేకపోవటం విషాదకరం. చివరికి నియంతృత్వ చైనాపాటి అధికార వికేంద్రీకరణ కూడా లేదు మనదేశంలో. స్థానికంగా ఏ ఊరిలో పనులు అక్కడే జరిగేందుకు చైనాలో నిధుల్ని, అధికారాల్ని కేటాయిస్తారు. కానీ ప్రధానీ! హైదరాబాద్ మేయర్ పక్కన లేకుండానే మీరు మెట్రో రైలుని ప్రారంభించి ప్రయాణించారు. కొత్తనోట్లు ఇవ్వకుండానే మీరు పెద్ద నోట్లను రద్దుచేసి ఇక్కట్ల పాలు చేసినా ప్రజలు మీ పట్ల నమ్మకం ఉంచారంటే.. ప్రత్యర్థి కాంగ్రెస్ అవినీతి పట్ల వ్యతిరేకత వల్ల. కానీ డీమానిటైజేషన్‌ని అధ్వాన్నంగా, అసమర్థంగా అమలు చేయటంతోపాటు అవినీతి అంతానికి మిగిలిన చర్యల్ని మీరు తీసుకోలేదు. డీమానిటైజేషన్ వల్ల డిజిటల్ లావాదేవీలు పెరిగినా, చివరకు వాటి వల్ల పన్నులు పెరగటం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రోజుకు రూ.11,000కోట్ల ప్రజల సొమ్మును పాలకులు ఖర్చు చేస్తున్నా ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, కనీస సేవల్ని అందించనప్పుడు.. ఇంకాఇంకా పన్నులు కట్టి ఉపయోగమేంటి? చిల్లు కుండలో నీరు పోయటమేగా! ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు, తెలుగు రాష్ట్రాల పాలకులు కూడా ఇంతకంటే భిన్నంగా ఏమీ లేరు. కేంద్రం నుంచి వస్తున్న 51శాతం డబ్బులో రూపాయికి ఐదు పైసల్ని కూడా స్థానిక ప్రభుత్వాలకు ఇవ్వని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు.. ఫెడరలిజం గురించి మాట్లాడుతుండటం విచిత్రం. కచ్చితంగా రాష్ట్రాలకు అధికారాలు పెరగాలి. కానీ.. ఓటు బ్యాంకు రిజర్వేషన్ల కోసం కాదు, స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు లేకుండా కాదు. లోక్‌సత్తాకు జనహితం తప్ప మోదీయా, రాహుల్‌గాంధీయా, చంద్రబాబా, జగనా, కేసీఆరా అన్నది ముఖ్యం కాదు. మితిమీరిన ఎన్నికల రాజకీయాల్ని, హాఫ్ బేక్డ్ అభివృద్ధి నమూనాలను వీడి విద్య, ఆరోగ్యం, చట్టబద్ధపాలన, ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల్లేని సేవలు, స్థానిక సాధికారత, వ్యవసాయంలో ఆదాయం వంటి అంశాల చుట్టూ నిజమైన రాజకీయం చేయకుంటే.. వారి వల్ల వేడి, కాలుష్యం తప్ప వెలుగులు ఉండవు. 2018లోనైనా పరిస్థితి సురాజ్యం దిశగా మెరుగవుతుందని ఆశిద్దాం.






# భవిష్యత్ కార్యాచరణపై సురాజ్య రాష్ట్ర సదస్సులో విస్తృత చర్చ

సెప్టెంబర్ 15, 2017న విశాఖపట్నం జిల్లాలో ప్రారంభమైన 'జనం కోసం జేపీ' సురాజ్య యాత్ర డిసెంబర్ 12న కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ముగిసింది. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో యాత్ర ముగియటంతో డిసెంబర్ 13న విజయవాడలో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సురాజ్య సదస్సు జరిగింది. ఇందులో 48పేజీల చర్చాపత్రాన్ని ప్రవేశపెట్టారు. లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ సదస్సులో ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.

సురాజ్య యాత్ర ఆరు లక్ష్యాలైన "1) ప్రభుత్వ కార్యాలయాల్లో హక్కుగా పౌర సేవలు, 2) పాఠశాల విద్య - ప్రతి బిడ్డకి ఖర్చు లేకుండా మంచి ప్రమాణాల విద్య 3) ఆరోగ్య రంగం - ప్రతి కుటుంబానికి ఖర్చు లేకుండా అన్ని స్థాయిలలో మంచి ఆరోగ్యం 4) స్థానిక ప్రభుత్వాలకు పన్నుల్లో వాటా 5) చట్టబద్ధ పాలన - మహిళల రక్షణ 6) పంటల ధరల సంక్షోభం - లాభసాటి వ్యవసాయం'' గురించి సవివరంగా జేపీ తెలియచేశారు. అందుకు సంబంధించిన పరిష్కారాల సాధనలో ప్రజలను ఎలా భాగస్వాముల్ని చేయాలో లోతుగా తెలియచెప్పారు. సురాజ్య ఉద్యమం ఏదో మొక్కుబడిగా చేసిందికాదని, భారత ప్రజాస్వామ్య గతిని మార్చే అంశాలు

# మీ పరిష్కారాలు అమూల్యం

## సురాజ్య యాత్ర ప్రయత్నాన్ని అభినందించిన ఏపీ ముఖ్యమంత్రి

సురాజ్య యాత్ర ఆంధ్రప్రదేశ్‌లో పూర్తికావటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి ఆరు లక్ష్యాల సంబంధించి క్షేత్రసమాచారం, పరిష్కారాలను జేపీ బృందం వివరించింది. వీటిపై చర్చించి తగు చర్యలు చేపట్టాలని కోరింది. దాదాపు గంట సేపు ఈ భేటీ జరిగింది.

విద్యను విద్యార్థుల చుట్టూ తిప్పే చర్యలు, టెస్టింగ్ బోర్డు ఏర్పాటు వంటి మార్పులతో చదువుల ప్రమాణాలను పెంచటం, ప్రాథమిక స్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ల నెట్‌వర్క్ తదితర ఏర్పాట్లతో ఆరోగ్యాన్ని అందరికీ అందుబాటులోకి తేవటం, ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల్లేని సేవల అందించటానికి పౌరసేవల చట్టం, మహిళల రక్షణ-చట్టబద్ధపాలనలో భాగంగా స్థానిక కోర్టుల ఏర్పాటు, తలసరి రూ.1000 కేటాయింపు, చిన్న పట్టణాల అభివృద్ధితో స్థానిక పాలనను పటిష్టం చేయటం, దిగుమతులపై సుంకం విధించటం దాకా పలు చర్యలతో వ్యవసాయాన్ని లాభసాటి చేయటం.. పరిష్కారాల్ని మౌఖికంగా, లిఖితపూర్వకంగా జేపీ ముఖ్యమంత్రికి వివరించారు. వీటిపై చర్చించాలన్నారు. పెద్ద ఖర్చు లేకుండానే ఈ మార్పులన్నీ పూర్తవుతాయని, కానీ జనం జీవితాలు మాత్రం గణనీయంగా ఎదుగుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ, సురాజ్య




## భవిష్యత్ కార్యాచరణపై ....

ఇందులో ఉన్నాయని వివరించారు. పెత్తందారీ ధోరణులు లేకుండా, ఆధునికత, సాంకేతికతలతో, అందరికీ సమానావకాశాలనిస్తూ ఓపెన్ వేదికలుగా వచ్చిన "యూత్ ఫర్ బెటర్ ఇండియా డాట్‌కామ్, సిటిజన్స్ ఫర్ బెటర్ ఇండియా డాట్‌కామ్" వెబ్ ప్లాట్‌ఫారాలలో ఎక్కడికక్కడ స్థానికంగా నమోదు కావాలని, సమస్యల మీద సమన్వయం చేసుకుంటూ, సంఘటితంగా పనిచేయాలని సూచించారు. సురాజ్య లక్ష్యాలు, ప్రతిపాదనలపై 90శాతం ఏకాభిప్రాయం, సంఘటితంగా పనిచేయటానికి సంసిద్ధత ఉంటే చాలు సురాజ్య సదస్సు విజయవంతమైనట్టేనన్నారు.

దేశంలో సుమారు 30లక్షల స్వచ్ఛంద సంస్థలున్నాయని, కానీ లోక్‌సత్తా చేసిన కృషికున్న చరిత్ర మరెవరికీ లేదని చెబుతూ.. ఇందులోభాగంగా 21 సంవత్సరాలుగా కృషి చేస్తున్నవారిని జేపీ అభినందించారు. అజరామర భావజాలం కోసం పనిచేస్తూ చరిత్రకు సరైన వైపున నిలుచున్న మనం.. రాబోయే తరాలను కూడా అందుకు సిద్ధం చేయాలన్నారు. అప్పుడే నివారించదగ్గ బాధలు లేని, అందరికీ ఎదిగే అవకాశాలున్న భారతదేశ నిర్మాణం సుస్థిరమవుతుందన్నారు. సురాజ్య ఎజెండాలోని అంశాలు, కార్యాచరణపై ప్రతినిధులు ఆరు బృందాలుగా ఏర్పడి చర్చించారు. విస్తృత అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. అన్నిటినీ క్రోడీకరించి భవిష్యత్ కార్యాచరణను చేపట్టాలని నిర్ణయించారు. లోక్‌సత్తా 2.0 ఉద్యమసంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కన్వీనర్ బండారు రామ్మోహనరావు, లోక్‌సత్తా పార్టీ ఏపీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, ప్రధాన కార్యదర్శి కల్లూరి బాలసుబ్రహ్మణ్యం, నాయకులు డాక్టర్ పట్టాభిరామయ్య, చెన్నుపాటి వజీర్, రాయి పద్మావతి, లక్ష్మి, అనిత, ప్రసాద్, భాను, దుర్గ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అభిమానులు పాల్గొన్నారు. ★





## మీ పరిష్కారాలు ....

యాత్ర మంచి ప్రయత్నమని అభినందించారు. సమస్యలను లోతుగా విశ్లేషించి కొత్తగా పరిష్కారాలు చూపారన్నారు. ఇవి అమూల్యమన్నారు. ఆయా రంగాల్లో తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. సురాజ్య పరిష్కారాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ లక్ష్యాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యల్ని తీసుకుంటుందని ఆశిస్తున్నట్టు సమావేశం తర్వాత మాట్లాడుతూ జేపీ కూడా విశ్వాసం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రణాళికా మండలి ముఖ్య కార్యదర్శి ఎం. గిరిజా శంకర్, ఇతర ఉన్నతాధికారులు, లోక్‌సత్తా నేతలు బండారు రామ్మోహనరావు, భీశెట్టి బాబ్జీ, డాక్టర్ పట్టాభిరామయ్య, వజీర్, మహిళాసత్తా నేతలు రాజ్యలక్ష్మి, దుర్గ, వైబీఐ కన్వీనర్ బి.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

*(పూర్తి వివరాలు వచ్చే సంచికలో)* ★



# జనం కోసం జేపీ సురాజ్య యాత్ర 6 లక్ష్యాల గురించి...

సురాజ్య యాత్ర ఆరు లక్ష్యాలూ.. ఎన్నికైన ప్రభుత్వాలు మొట్టమొదట చేయాల్సిన ముఖ్యమైన పనులు! మనం సొంతంగా చేసుకోలేని ఈ ఉమ్మడి అవసరాలను చేసి పెట్టటం కోసమే మనం ప్రభుత్వాలను ఎన్నుకుంటున్నాం. పన్నులు కడుతున్నాం. ఈ పనులు చేయకుండా స్వరాజ్యం అంటే, అది దొంగ స్వరాజ్యమే. జనం జీవితాల్లో ఎప్పుడో రావాల్సిన మార్పులివి. ఎవరికీ అభ్యంతరం లేని పనులివి. సులభంగా, పెద్ద ఖర్చు లేకుండానే, జనం జీవితాల్ని గణనీయంగా బాగుచేసే మార్పులివి. కానీ ఇప్పటికీ ఇవి రాలేదు. కిలోమీటరు దూరానికి ఆటోరిక్షా ప్రయాణానికయ్యే ఖర్చు కంటే తక్కువ ఖర్చుతో అంగారక గ్రహానికి ఉపగ్రహం పంపగలిగిన మనం.. ఇక్కడున్న జనం జీవితాల్ని బాగు చేయటానికి పెద్ద ఖర్చు లేని, చిన్న మార్పులను చేయటానికి కూడా ఆసక్తి చూపటం లేదు. మనకి డబ్బు లేదా అంటే.. సరిపోయినంత సొమ్ముల్ని మనం పన్నులుగా కడుతున్నాం. మనం కట్టిన పన్నులు డబ్బులు లేదా మన పేరు మీద తెచ్చిన అప్పుల నుంచి ప్రభుత్వాలు రోజుకు రూ.11,000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. కానీ రాజకీయ వ్యవస్థ ప్రజలకు కావలసిన ఈ ఎజెండాని వదిలేసి.. ప్రజలు ఆలోచించకుండా ఓట్లు వేసే తాత్కాలిక తాయిలాల చుట్టూనే చర్చను తిప్పుతోంది. కాస్త నాగరికత ఉన్న ఏదేశంలోనూ ఈ పనుల కోసం ఉద్యమాలు అక్కర్లేదు. కానీ మనదేశంలో మనం కాస్త అవగాహన తెచ్చుకుని అడగటం మొదలుపెడితేనే, ఈ పనులు జరుగుతాయి. మన జీవితాలు నిజంగా మెరుగవుతాయి. అప్పుడే సురాజ్యం! చర్చను ఈ దిశగా మార్చటం కోసం, వెంటనే అమలు చేయగల పరిష్కారాలను ప్రజలు, రాజకీయ వ్యవస్థ ముందుంచి, వారి భాగస్వామ్యంతో 6 లక్ష్యాలను సాధించటం కోసమే 'జనం కోసం జేపీ' సురాజ్య యాత్రను పార్టీలకతీతంగా లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ సెప్టెంబర్ 15, 2017న విశాఖపట్నం నుంచి ప్రారంభించారు. టెక్నాలజీని వినియోగించుకుంటూ జరిగే ఈతరం వినూత్న ఉద్యమం ఇది. 'యూత్ ఫర్ బెటర్ ఇండియా డాట్‌కామ్', 'సిటిజన్స్ ఫర్ బెటర్ ఇండియా డాట్‌కామ్' వెబ్ ప్లాట్‌ఫారాలలో నమోదు చేసుకుని యువత, ఇతర ప్రజలు ఇందులో తేలిగ్గా భాగస్వాములై, జేపీతో నిత్యం కాంటాక్ట్‌లో ఉంటూ స్థానికంగా తమ సమస్యలపై చిన్న చిన్న కార్యక్రమాలతో పరిష్కారం సాధించుకోవచ్చు. తమ కెరీర్‌లను చూసుకుంటూనే, పాలనను, సమాజాన్ని సరిదిద్దుకోవచ్చు.

ప్రతి జిల్లాలో కొన్నిరోజుల చొప్పున తొలుత ఆంధ్రప్రదేశ్‌లో, తర్వాత తెలంగాణలో, దేశంలో వీలున్నచోట్ల జనం కోసం జేపీ సురాజ్య యాత్రను నిర్వహించాలన్నది ప్రయత్నం. కృష్ణా జిల్లా కార్యక్రమాలతో ఏపీలో సురాజ్య యాత్ర పూర్తయింది. సురాజ్య యాత్ర 6 లక్ష్యాల గురించి కొంచెం వివరంగా..

**1) ఉపాధినిచ్చే, వికసింపచేసే, వివక్షను తొలగించే నాణ్యమైన చదువును అందించటం:** మన పన్నుల డబ్బుతో ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కో విద్యార్థి మీద ప్రభుత్వం రూ.60,000 దాకా ఖర్చు పెడుతోంది. అయినా అక్కడ చదువులు సక్రమంగా లేకపోవడంతో తల్లిదండ్రులు వేలు ఖర్చు పెట్టి ప్రైవేటు స్కూళ్లకు పిల్లల్ని పంపుతున్నారు.

9, 10 తరగతుల్లో వివిధ దేశాల్లో చదువులు ఎలా ఉన్నాయో పరీక్షించటానికి 74 దేశాల మధ్య చేసిన 'పీసా' సర్వేలో మనదేశం 73వ స్థానంలో ఉంది. ఆ సర్వేతోనైనా కళ్లు తెరవాల్సింది పోయి.. ఇక మీదట ఆ సర్వేలో పాల్గనబోమని మనదేశం పలాయనం చిత్తగించింది. దీంతో ఇతర దేశాలతో పోలిస్తే మన చదువులు ఎలా ఉన్నాయో కచ్చితమైన సమాచారం కూడా అందుబాటులో లేని దుస్థితి. కానీ అంతర్గతంగా కొన్ని సర్వేలు కొంత ప్రామాణిక సమాచారాన్ని వెల్లడిస్తున్నాయి. 'పీసా' సర్వేలాగా గణితం, విశ్లేషణ, తర్కం, సృజనాత్మకత, పరిష్కారశక్తి వంటి లోతైన కాన్సెప్టుల ప్రమాణాలను మన అంతర్గత సర్వేల్లో తీసుకోలేదు. కేవలం కూడికలు, తీసివేతలు, భాగాహారం వంటి ప్రక్రియలను చేసి చూపమని మాత్రమే అడిగారు. కానీ ఆ సర్వేల్లో కూడా.. 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో చదవటం రానివారు, చిన్న తీసివేతలు తెలియనివారు 25శాతానికిపైగా ఉన్నారని, సాధారణ భాగాహారం చేయలేనివారు 50శాతం దాకా ఉన్నారని తేలింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితులు ఇందుకు మినహాయింపుగా లేవు.

ఇటీవల ఏపీకి వచ్చిన మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు కూడా ఇవే విషయాల్ని ఉటంకిస్తూ హెచ్చరించారు. విద్య, ఆరోగ్యాన్ని భారత్ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. అభివృద్ధి చెందే ఏ దేశమూ చేయకూడని పని ఇది అన్నారు. నిజానికి మనదేశంలో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో విద్యకు ఎంతో డిమాండ్ ఉంది. కానీ విద్య పట్ల గౌరవం, ఆదరణ ఉంది గానీ విద్య విలువేంటో మనలో చాలామందికి అర్థం కాకపోవటాన్ని అడ్డంపెట్టుకుని మార్కులు, ర్యాంకులు వంటి అంశాలకే పరిమితం చేసి, మొక్కుబడిగా నిధుల్ని విడుదల చేసి ప్రభుత్వం తప్పించుకుంటోంది.

ఒక పక్క ప్రభుత్వానికి పన్నులు, మరోపక్క ప్రైవేటు ఫీజు బాదుడు.. ఇలా డబుల్ ఖర్చు అవుతున్నా చదువు రాకపోవడం!

దీన్ని మార్చి, అందరికీ ప్రపంచంలో ఎక్కడైనా పనికొచ్చే మంచి చదువును అందించటం సురాజ్య యాత్ర లక్ష్యం. ఇది ఇప్పుడు చేస్తున్న ఖర్చు కంటే తక్కువ డబ్బుతోనే పూర్తిగా సాధ్యం. ఈ చదువు లేకుండా ఆదాయాన్ని పెంచే ఉపాధి ఎలా లభిస్తుంది? కులవివక్ష ఎలా పోతుంది?

**2) జేబులో నుంచి రూపాయి ఖర్చు లేకుండా అందరికీ ఆరోగ్యం:** సరైన వైద్యం అందక పనిచేసే శక్తిని కోల్పోయి, వైద్య ఖర్చుల కోసం చేసిన అప్పుల వల్లే పేదరికంలోకి జారిపోతున్నవారు మనలో అనేకమంది ఉన్నారు. సంవత్సర ఆరంభంలో మెరుగైన ఆదాయం ఉండి, ఆ తర్వాత చికిత్సలను తట్టుకోలేక పేదలుగా మారిపోతున్నవారి సంఖ్య మనదేశంలోనే ఏటా 6కోట్ల దాకా ఉంది. ఇది దాదాపు బ్రిటన్ జనాభాతో సమానం.

ఆరోగ్యరంగాన్ని నాశనం చేస్తే చాలు.. వేరే ఏమీ చేయనక్కర్లేకుండానే పేదరికాన్ని కొనసాగించవచ్చని మనదేశం, తెలుగు రాష్ట్రాలు నిరూపిస్తున్నాయి. తాజాగా విడుదలైన జాతీయ ఆరోగ్య వ్యయ సర్వే కూడా ఇదే చెప్పింది.

ప్రాథమిక వైద్యం అధ్వాన్నమవటంతో ప్రభుత్వ పెద్దాస్పత్రుల మీద కూడా భారం పెరిగి వైద్యంలో నాణ్యత కొరవడుతోంది. బెడ్‌లను మించి రోగులు రోజూ వచ్చి చేరుతున్నారు. ప్రపంచంలో మరేదేశంలోనూ ఆరోగ్య రంగానికి ఇంత తక్కువ కేటాయింపులు లేవు. బ్రిటన్ 9శాతం, అమెరికాలాంటి దేశమైతే జీడీపీలో దాదాపు 17శాతం దాకా ఆరోగ్యరంగం మీద వెచ్చిస్తున్నాయి. మనం అంత చేయనక్కర్లేదు, కనీసం 2శాతం కేటాయిస్తే చాలు. అందరికీ మంచి ఆరోగ్యాన్ని గ్యారంటీగా అందించవచ్చు. వైద్యనిపుణులు, తక్కువ ఖర్చుతో మందులు తయారుచేయగల కంపెనీలు వంటి గొప్ప సదవకాశాలు మనకున్నాయి. కానీ మనదేశం 1.1శాతం మాత్రమే కేటాయిస్తూ ఉన్న అవకాశాలను కాలరాస్తోంది. ఆ అరకొర బడ్జెట్‌లోనే టీకాలు, వైద్యవిద్య అన్నీ ఉంటాయి.

ఆరోగ్య రంగానికి మనదేశంలో భారీ డిమాండ్ ఉంది. ప్రైవేటు రంగంలోని ఔత్సాహికులు కొత్త ప్రతిపాదనలతో వస్తున్నారు. దేశంలో నెలకు 11లక్షలమంది కొత్తగా ఉద్యోగాల కోసం మనదేశంలో రోడ్ల మీదకు వస్తున్నారు. ఒక్క ఆరోగ్య రంగాన్ని బాగుచేస్తే మనదేశంలో 2-3 కోట్ల ఉద్యోగాలను సృష్టించే అవకాశముంది. బ్రిటన్‌లో దాదాపు ఐదారుశాతం మందికి వైద్య ఆరోగ్య రంగమే ఉపాధిని కల్పిస్తోంది. మనదేశంలో ఆ సంఖ్యల 1శాతంలోపే. అయినా కూడా ప్రభుత్వంలో ఆలోచన కనిపించటం లేదు.

ప్రైవేటు రంగంలో అతి తక్కువ జీతాలిచ్చే పనికిమాలిన ఉద్యోగాలకు ప్రభుత్వం అనేకరెట్లు జీతాలిచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోంది. అదే ప్రాణాలను కాపాడే ఆరోగ్యరంగంలో వైద్యులకు నెలకు రూ.40,000-50,000



జీతాలు మాత్రమే ఇస్తోంది. ప్రైవేటు, కార్పొరేట్ రంగంలో నిపుణులైన వైద్యునికి రూ.4లక్షల దాకా నెలవారీ ఆదాయం వస్తుందన్నారు. ఎంబీబీఎస్ చదవటానికి, ఆపైన పీజీ చేయటానికి తెలుగు రాష్ట్రాల్లో ఉన్నంత కష్టం మరెక్కడా ఉండదు. అలాగే వైద్యవృత్తికి ఎంతో డిమాండ్ ఉంది. అయినా మనదేశంలో ఎంబీబీఎస్ చేసి కూడా సరైన ఉపాధి అవకాశాలు లేకుండా ఖాళీగా ఉన్న వారు 3లక్షలమంది దాకా ఉన్నారు. ఇలా ఏమాత్రం అర్థంలేని విధానాలను ఆరోగ్యరంగంలో పాలకులు కొనసాగిస్తున్నారు. దేశంలో నివారించదగ్గ జబ్బులతో ఐదేళ్లలోపు పిల్లలు ఏటా 12లక్షలమందిదాకా మరణిస్తున్నారు. గర్భస్థ దశలో ఉన్నప్పుడు పిల్లలకు గుండె జబ్బులు, ఇతర అంగవైకల్యాలు రాకుండా ర్యుబెల్లా టీకాను ఇవ్వాలని లోక్‌సత్తా 18 ఏళ్లుగా పోరాడుతుంటే, ఎట్టకేలకు ఈ ఏడాది సార్వజనీన టీకా కార్యక్రమంలో చేర్చారు. ఈ ఆలస్యం వల్లే 40-50లక్షలమంది నివారించదగ్గ వైకల్యాలతో ఈ దేశంలో పుట్టారు. ర్యుబెల్లా వల్ల మనదేశంలో ఏడాదికి ఎంతమంది నష్టపోతున్నారో మనలో చాలామందికి తెలియదుగానీ.. ఎక్కడో ఓ విదేశంలో ఒకట్రెండు డజన్ల మందికి వచ్చిన జికా వైరస్ గురించైతే మనం చాలా సంచలనంగా చర్చించుకున్నాం.

ఆరోగ్యశ్రీ, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ వంటి పథకాలు ప్రజల ఆరోగ్యాన్ని బాగుచేయటంకన్నా.. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులను బాగుచేయటానికి ఎక్కువ ఉపయోగపడు తున్నాయి. ఒక్కో ప్రభుత్వాస్పత్రిలో అయ్యే ఖర్చు కన్నా పది రెట్లు ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యానికి ఖర్చవుతోంది. దీంతోపాటు ప్రాథమిక వైద్యం కుదేలవటంతో జబ్బు ముదిరాక చివరి దశలో వైద్యసేవలను అందించటంతో రోగులకీ పెద్ద ఫలితం ఉండటం లేదు. సరైన వైద్యసేవలు అందించకపోతే మనదేశంలో వైద్యుల మీద దాడులు చేస్తున్నారు. అదే అందరికీ ఆరోగ్యం విధానమున్న బ్రిటన్‌లో వైద్యులు మెరుగైన ఆదాయం కోసం సమ్మె చేస్తే 97శాతం మంది ప్రజలు వారికి మద్దతుగా నిలిచారు.

లోక్‌సత్తా ప్రతిపాదించిన అందరికీ ఆరోగ్య విధానంలో ఎంబీబీఎస్ వైద్యులు ఫ్యామిలీ డాక్టర్లుగా అందుబాటులో ఉంటారు. ప్రజలు తమకు నచ్చిన డాక్టర్‌ని ఎంపిక చేసుకుంటారు. ఎంతమంది ప్రజలు ఎంపిక చేసుకుంటే అంత వార్షిక ఫీజును ప్రభుత్వం ఆ వైద్యునికి చెల్లిస్తుంది. ఆ ఫ్యామిలీ డాక్టర్ రిఫర్ చేస్తేనే, పైస్థాయి చికిత్సకు రోగి రావాల్సుంటుంది. దీనివల్ల పటిష్టమైన ప్రాథమిక వైద్యం, సక్రమ వైద్య రికార్డుల వ్యవస్థ ఏర్పడుతుంది. దాదాపు 70శాతం రోగాలకు తొలిదశలోనే మంచి చికిత్స అందుతుంది. ఈ రకంగా క్లినిక్ నిర్వహణ ఖర్చులు పోగా, మెరుగైన డాక్టర్‌కి నెలకు రూ.1లక్షకు తక్కువ రాదు. సామర్థ్యాన్ని బట్టి ఆదాయం ఇంకా భారీగా పెరుగుతుంది. అందుకే ప్రజల మీద భారం లేకుండా వైద్యాన్ని అందించే విధానం ప్రజలు, వైద్యులు, దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తానికీ విన్-విన్ అవుతుంది. ఈ విజయాన్ని దేశ ప్రజలకు అందించటం సురాజ్య కీలక లక్ష్యాల్లో ఒకటి.

**3) జనం ఉండే చోటకే అధికారాలు, నిధులు :** జనం ఢిల్లీలో ఉండరు, రాష్ట్రాల్లో ఉంటారు అని గదమాయించి, కేంద్రం మిధ్య అని వాదించి మరీ ఫెడరల్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నాం. ఎన్టీరామారావు, బిజూపట్నాయక్, కరుణానిధి, ఫరూక్ అబ్దుల్లా లాంటివారంతా రాష్ట్రాలకు నిధులు, అధికారాలను పెంచటంలో కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు కేంద్రం నుంచి వారు ఆశించినదానికంటే ఎక్కువగా రాష్ట్రాలకు బడ్జెట్‌లో నూటికి 51 రూపాయలు వస్తున్నాయి. పన్నుల డబ్బులోనైతే ప్రతి మూడు రూపాయలకు.. రెండు రూపాయలు రాష్ట్రానికి వస్తున్నాయి. మరి తాను కేంద్రం నుంచి డిమాండ్ చేసి తెచ్చుకున్న నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వం దిగువన స్థానిక ప్రభుత్వాలుగా ఉన్న పంచాయతీలు, మునిసిపాలిటీలకు ఎంత ఇస్తోంది? నూటికి రూ.5లు కూడా ఇవ్వడం లేదు.

జనం ఉండేది రాష్ట్రాల్లోనా, గ్రామాలు, పట్టణాల్లోనా?.. ఇదే ప్రశ్న రాష్ట్ర ప్రభుత్వానికీ వర్తించదా?


అలాగే కేవలం రాష్ట్రం చేసే వ్యయాన్నే తీసుకుంటే.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏటా ప్రతి పౌరుని పేరు మీదా రూ.30,000 ఖర్చు చేస్తోంది. ఇందులో స్థానిక ప్రభుత్వాలకు

ఇస్తున్నది కేవలం రూ.32. అంటే.. అక్షరాలా వెయ్యికి ఒక్క రూపాయి. కేంద్రం నుంచి పంచాయతీలకు నేరుగా నిధులు వచ్చేలా 14వ ఆర్థికసంఘాన్ని లోక్‌సత్తా ఒప్పించింది. గణనీయంగా ఫలితాల్ని సాధించింది. కానీ ఈ నిధుల్ని కూడా రాష్ట్రప్రభుత్వాలు పక్కదోవ పట్టిస్తున్నాయి. జన్మభూమి కమిటీల వంటి వాటి ద్వారా పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నాయి. స్థానిక ప్రభుత్వాలపై జన్మభూమి కమిటీలను వేసినట్టు, కేంద్రం రాష్ట్రాలపై స్వచ్ఛభారత్ కమిటీలంటూ వేస్తే రాష్ట్ర ప్రభుత్వాలు ఊరుకుంటాయా?

కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల్లో 50శాతం దాకా ప్రజలు ఉండే చోట స్థానిక ప్రభుత్వాలకు వెళ్తే డ్రైనేజీలు, మంచినీరు దగ్గర్నుంచి చాలా సమస్యలు వేగంగా, తేలిగ్గా పరిష్కారమైపోతాయి. ప్రతి చిన్న పనికీ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండదు. చైనాలాంటి నియంతృత్వ దేశంలో కూడా ఈ మాత్రం పాలనా ఇంగితం ఉంటుంది. అక్కడ స్థానిక పనులు స్థానికంగానే జరిగిపోతాయి. మన ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి విదేశాల్లో ఏ నగరానికి వెళ్లినా.. అక్కడి విషయాల్ని, ఒప్పందాల్ని మేయర్‌తో చర్చిస్తారు తప్ప దేశాధ్యక్షులతో కాదు. చెప్పాలంటే.. ఏపీలోని శ్రీకాకుళం, రాయదుర్గం, నెల్లూరు, మార్కాపురం లాంటి పట్టణాలు చైనాలో ఉంటే ఇంకా ఎక్కువ అభివృద్ధి చెందేవి. స్థానికంగా ప్రజలుండే చోటకే సగం నిధులందేలా చూడటం ఇప్పుడు మనందరి లక్ష్యం కావాలి.

**4) వ్యవసాయంలో ఆదాయాన్ని పెంచటం:** ఉద్యోగాల మీద ఆధారపడకుండా ఉన్నవారిలో ఎక్కువమంది వ్యవసాయంలో ఉన్నారు. ఆదాయాన్ని పెంచే ఉపాధి ఎంత ముఖ్యమో, వ్యవసాయంలో ఆదాయం పెంచటం కూడా అంతే ముఖ్యం. పైగా ఆహారభద్రతకు కూడా అది అవసరం. రైతులు ఆత్మహత్య చేసుకున్నాక రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించేకంటే.. వాళ్లు బతికిఉన్నప్పుడు ఆదాయాన్ని పెంచే విధానాలను అవలంబిస్తే ఈ దేశానికి ఆహారధాన్యాల్ని ఇబ్బడిముబ్బడిగా పండించగలుగుతారు.

నకిలీ విత్తనాలు, ఎరువులు, కూలీల కొరత, కల్తీ పురుగుమందులు, కరువులు, వరదలు.. ఈ గండాలన్నీ దాటుకుని రైతు పంట పండించినా.. గిట్టుబాటు ధరలేక కుంగిపోతున్నాడు. ఇందుకు పాలకుల పాపమే తప్ప ప్రకృతి శాపం కారణం కాదు. గత మూడేళ్లలోనే ప్రభుత్వం ఎగుమతుల్ని దెబ్బతీసే విధానాలను, పప్పుధాన్యాలు, వంటనూనెల దిగుమతుల్ని ప్రోత్సహించే విధానాలను అనుసరించటం వల్ల మనదేశంలో రైతులకు ఏడాదికి రూ.1,40,000 మేర డిమాండ్ పడిపోయింది. అంటే కనీసం



రూ.4లక్షల కోట్ల నష్టం. రుణమాఫీలు, ఉచిత తాయిలాలు, రైతే రాజు, గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు వంటి నినాదాలు నేతలు ఓట్లు కొల్లగొట్టడానికి తప్ప రైతును ఆదుకోవటానికి ఉపయోగపడటం లేదు. చాలా వ్యవసాయోత్పత్తుల్లో మార్కెట్లో వినియోగదారుడు కొనే సొమ్ములో కేవలం 30శాతం మాత్రమే రైతుకు దక్కుతోంది. 2010-11లో దేశంలో వ్యవసాయ ఆంక్షలకు, దేశం నుంచి ఆహారధాన్యాల ఎగుమతులపై నిషేధానికి వ్యతిరేకంగా రైతు సంఘాలతో కలిసి లోక్‌సత్తా చేసిన పోరాటం వల్ల భారతదేశం బియ్యం ఎగుమతుల్లో నెంబర్‌వన్‌గా మారింది, ఇప్పటికీ గణనీయంగా ఎగుమతుల్ని చేస్తూ దేశానికి విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జిస్తోంది, తెలంగాణ, రాయలసీమ, కోస్తాల్లో ఒక్క బీపీటీ వెరైటీ రైతులకు ఒక్క సీజన్‌లోనే రూ.3,600కోట్ల లాభం చేకూరింది. అలా రైతుకు ఆదాయం, వినియోగదారుడికి లాభం కలిగించేలా నూతన వ్యవసాయ విధానాలు కావాలిప్పుడు. దీనివల్ల కౌలురైతులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. దాంతోపాటు అందరికీ మంచి విద్య, ఆరోగ్యం జేబులో నుంచి ఖర్చు లేకుండా అందించే ఏర్పాటు ఉంటే రైతు కుటుంబాలు తెరిపిన పడగలుగుతాయి.

**5) లంచాలు, దేబిరింపులు అవసరం లేకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరిగేందుకు 'పౌర సేవల' చట్టం:** ప్రభుత్వాల బడ్జెట్‌లో దాదాపు మూడో వంతు ఉద్యోగుల జీతాలకే పోతాయి. ప్రజల ఆదాయంతో సంబంధం లేకుండానే ఉద్యోగుల జీతాలు పెరుగుతాయి. భారతదేశంలో సగటు

పౌరునికంటే దాదాపు 30-40 రెట్లు ఎక్కువగా ప్రభుత్వోద్యోగుల సంపాదన ఉంటుందని ఓ అంచనా. ప్రపంచంలో మరేదేశంలోనూ ఇంత తేడా కనిపించదు. ఒక సాధారణ ప్రభుత్వోద్యోగి.. ఈ దేశంలోని 90శాతం మంది ప్రజల కన్నా అత్యంత శక్తిమంతుడనేది మనందరికీ రోజూ కనిపించే వాస్తవం. అయినా ప్రభుత్వోద్యోగుల ఆదాయం పెరగటానికి మనం అభ్యంతరం పెట్టటంలా. కానీ ఆ జీతభత్యాలకు పన్నుల రూపంలో డబ్బు చెల్లిస్తున్న ప్రజలకు మాత్రం సరైన సేవలు ఎందుకు అందటం లేదు అని మాత్రమే ప్రశ్నిస్తున్నాం. ప్రజలకు హక్కుగా అందాల్సిన సేవలకు గ్యారంటీ ఇవ్వమని అడుగుతున్నాం. గవర్నమెంట్ ఆఫీసుకు వెళ్లి లంచమో, సిఫారసో, వేధింపులో, దెబిరింపులో లేకుండా పనులు చేయించుకోగలిగివారు, సందర్భాలు చాలా తక్కువ. ప్రజాస్వామ్యంలో పన్నులు కడుతూ ప్రభువులైన ప్రజలు.. ఓ సేవకు ఫీజు కూడా కడుతూ చివరికి చేయిజాచి అర్థించేవారుగా మిగిలిపోతున్నారు. సేవకులైన పాలకులు, ప్రభుత్వోద్యోగుల ముందు చేతులు కట్టుకుని హక్కుగా చేయాల్సిన పనిచేసి పెట్టమని ప్రాధేయపడుతున్నారు. దీన్ని మార్చి ప్రజలు ధీమాగా, లంచాలివ్వకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో సర్టిఫికెట్లు, కుళాయి కనెక్షన్ వంటి పనులు చేయించుకునేందుకు 'పౌర సేవల' చట్టం వంటి ఏర్పాట్లు చేయాలి. ఈ చట్టం దిశగా 1997లో పౌర సేవల పత్రాలు (సిటిజన్ ఛార్టర్లు)తో 'స్వరాజ్యం' పుస్తకాన్ని లోక్‌సత్తా వెలువరించింది. ఆ తర్వాత గత యూపీయే ప్రభుత్వ హయాంలో లోక్‌సత్తాయే పార్లమెంటరీ కమిటీ అభ్యర్థన మేరకు రూపొందించి కేంద్రప్రభుత్వానికి ఇచ్చింది. ఇది ప్రస్తుతం పార్లమెంటు ముందు ఉంది. అలాగే ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా ఈ బిల్లును పంపింది. దీని వల్ల ప్రతి ప్రభుత్వ కార్యాలయం ముందు అక్కడ చేసే పనుల జాబితాతో సిటిజన్ ఛార్టర్ల బోర్డును ఏర్పాటు చేస్తారు. అందులో ప్రతి పనికీ గడువు, ఆ గడువులోగా పూర్తిచేయలేకపోతే రోజుకు కనీసం రూ.250-300 జరిమానా దరఖాస్తు చేసుకున్న పౌరునికి చెల్లించటం వంటి ఏర్పాట్లు ఉంటాయి. ఈ చట్టాన్ని వేగంగా తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా.. హక్కుగా అందాల్సిన ధృవపత్రం వంటి సేవలకు గతిలేక లంచం ఇచ్చే పౌరునికి మూడు నుంచి ఏడేళ్ల జైలుశిక్ష, అవినీతికి పాల్పడ్డ ప్రభుత్వోద్యోగిని విచారించటానికి కూడా ప్రభుత్వ అనుమతి తీసుకురావాలనే సవరణల్ని తీసుకురావటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల పౌర సేవల చట్టాన్ని ప్రతిపాదించినా.. అది కేవలం పారిశ్రామికవేత్తలకే పరిమితమయ్యేలా ఉంది. హక్కుగా పౌర సేవల చట్టాన్ని సామాన్య ప్రజలకు అందించే సేవలకు కూడా వర్తింపచేయాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల్లేకుండా సేవలందితే.. రైతులు, కౌలురైతులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది.

**6) చట్టం, న్యాయం అందరికీ సమానంగా అందటం:** బాలికలు, మహిళలు బైటికెళ్తే వేధింపులు. సురక్షితంగా తిరిగి రావటంపై ఆందోళన. నేరాలు చేసిన వారికి శిక్ష పడుతుందని, బాధితులకు న్యాయం జరుగుతుందని నమ్మకం లేదు. తెలుగు రాష్ట్రాల్లో, దేశవ్యాప్తంగా కూడా కుళ్లబడిచి బలవంతంగా ఒప్పించకపోతే.. రుజువై శిక్షలు పడే నేరాలు కేవలం 6 నుంచి 10శాతం మాత్రమే. పోలీసు దెబ్బలు తాళలేక చాలామంది అమాయకులు నేరాలు చేసినట్టు ఒప్పుకుంటూ శిక్షలు అనుభవిస్తున్నారు. ఇలా ఏదో వ్యవస్థ నడుస్తున్నట్టు కనిపిస్తున్నా.. సమాజంలో నేరాలు ఆగటం లేదు. మనకు శాంతిభద్రతలు బాగానే ఉన్నట్టు కనిపించటానికి కారణం.. చట్టబద్ధపాలన ఉండికాదు. మన సమాజంలో, కుటుంబ వ్యవస్థలో ఉన్న బలమైన సంప్రదాయాలు, సంస్కృతి కారణంగా శాంతిభద్రతలు అదుపులో ఉంటున్నాయి. ఎవరో చూస్తారు, ఇంట్లో చెబుతారు, పెద్దవాళ్లు చూస్తే బాగుండదు వంటివి మన ప్రవర్తనను ఇంకా అదుపు చేస్తున్నాయి. కానీ ఈ రక్షణ ఎల్లకాలం ఇలాగే ఉండే అవకాశం లేదు. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న తరుణంలో.. కుటుంబ వ్యవస్థ బలహీనపడే అవకాశముంది. దీన్ని పరిపుష్టం చేసేలా చట్టబద్ధపాలన లేకపోతే ముున్ముందు మహిళల రక్షణేకాదు.. మనందరి భద్రతా సవాళ్లను ఎదుర్కోవలసి ఉంటుంది. దీంతోపాటు.. అధికారం, డబ్బు ఉన్నవారికే కాకుండా అందరికీ న్యాయం సమానంగా అందుతుందన్న భరోసాను కల్పించే సంస్కరణలు రాకపోతే.. మున్ముందు దేశ సమగ్రతను కాపాడుకోవటం కూడా కష్టమే.


పూర్తిగా ఆచరణసాధ్యమైన, ఖర్చులేని ఈ ఆరు పనులూ జరిగితేనే సురాజ్యానికి పునాది ఏర్పడినట్టు.

ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలన్నది అప్పుడు ఎవరికి వారు నిర్ణయించుకోవచ్చు. కానీ ఏ పార్టీనైనా, అభ్యర్థినైనా ఎన్నికల్లో ఎందుకు గెలిపిస్తున్నామో మాత్రం మనలో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఎన్నికల మధ్య ప్రభుత్వాలు చేయాల్సిన, మనందరం పార్టీలకతీతంగా సంఘటితంగా అడగాల్సిన ప్రధానమైన పనులే ఈ సురాజ్య యాత్ర ఆరు లక్ష్యాలూ.

Join & Participate:
www.youthforbetterindia.com
www.citizensforbetterindia.com ★

# ఆకాంక్షలు - నిస్సహాయతల ప్రజానీకం.. సురాజ్య యాత్ర దృశ్యం!

- ఎ.అన్నపూర్ణ



లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ సెప్టెంబర్‌లో ప్రారంభించిన 'జనం కోసం జేపీ' సురాజ్య యాత్ర ఆంధ్రప్రదేశ్‌లో పూర్తయింది. కృష్ణా జిల్లాలో యాత్ర ముగిశాక.. సురాజ్య యాత్రలో బైటపడ్డ మౌలిక సమస్యలను గణాంకాలు, సాక్ష్యాలు, హేతుబద్ధ పరిష్కారాలతో సహా ముఖ్యమంత్రిని కలిసి వివరించి నిర్ణీత కాలవ్యవధిలో చర్యలు తీసుకోవాలని జేపీ బృందం కోరింది. రాష్ట్ర ప్రభుత్వం ఏ రీతిగా స్పందిస్తుందీ, బధిర శంఖారావమైతే ఏం చేయాలీ అనేది తెలంగాణలో కూడా సురాజ్య యాత్ర పూర్తయ్యాక ఆలోచించే అంశం. ఈలోగా సురాజ్య యాత్రకు సంబంధించి కొన్ని అంశాలను ప్రజలతో పంచుకునే ప్రయత్నమే ఈ వ్యాసం.

ఒక రాజకీయ పార్టీగా లోక్‌సత్తాకు పెద్ద నగరాల్లో 10శాతం ఓట్లు, పట్టణాల్లో 4శాతం, గ్రామాల్లో 1శాతం ఓట్లు నికరంగా ఉన్నాయి. సర్వశక్తులతో పోరాడితే వచ్చే ఓట్లు ఇవి. కానీ మార్పును సాధించేలా ప్రాచుర్య రాజకీయ పార్టీలను కదిలించటానికి ఈ ఓట్లు చాలవు. అందుకే ఎన్నికలకు విరామం ప్రకటించి పార్టీలకతీతంగా ప్రజోపకర ఎజెండా, ఉద్యమ కార్యాచరణ మీద దృష్టి సారించింది. రాష్ట్ర విభజన సమయంలో హైదరాబాద్ అండ లేకుండా ఉండే మిగిలిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక భవిష్యత్తు పరిరక్షణకు వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక తరగతి హోదాను ప్రతిపాదించిన లోక్‌సత్తా.. ఆ తర్వాత కూడా వాటి సాధనకు తన వంతు కృషి చేసింది. విద్య, ఆరోగ్యం, పౌరసేవల చట్టం, స్థానిక ప్రభుత్వాలకు తలసరి కేటాయింపు, ఎన్‌జేఏసీ, ఎన్నికల సంస్కరణలు సహా పలు అంశాల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు లిఖితపూర్వకంగా తన సహాయ సహకారాలను, సూచనల్ని అందించింది. అయితే ఈ కృషి సమాజంలో విస్తృత భాగమవుతూ నిరంతర కార్యాచరణతో ఉంటేనే, దేశ భవిష్యత్తుకు, యువత భవిష్యత్తుకు భరోసా లభిస్తుంది. అందుకే ఎంతో ఆలోచించి, సన్నద్ధ కృషి చేసి ఆధునిక సాంకేతికత సాయంతో వినూత్న కార్యచరణను లోక్‌సత్తా రూపొందించింది. యువత, ఇతర వయసుల ప్రజలు తమ రోజువారీ చదువుల్ని, కెరీర్‌లను, ఉద్యోగ, వ్యాపారాలను చూసుకుంటూనే సమాజహిత కార్యక్రమాల్లో భాగస్వాము లయ్యేలా, చిన్న కార్యక్రమాలతో పెద్ద మార్పును సాధించుకునేలా 'యూత్ ఫర్ బెటర్ ఇండియా డాట్‌కామ్', 'సిటిజన్స్ ఫర్ బెటర్ ఇండియా డాట్‌కామ్' అనే వెబ్ ప్లాట్‌ఫారాలను అందుబాటులోకి తెచ్చింది. వెబినార్ (వెబ్ సమావేశాలు) ద్వారా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. నిర్దిష్ట లక్ష్యాలు, పద్ధతులు ఉన్న ఈ ఏర్పాట్లతో సురాజ్య యాత్రను ప్రారంభించింది.

సురాజ్య యాత్రలో జెండాల్ని పక్కనపెట్టి పార్టీ, సంస్థ తేడా లేకుండా అందరూ కలిసిరండి అని జేపీ ఆహ్వానించారు. వచ్చినవారితో కలిసి విద్యార్థులు, యువత, అణగారిన వర్గాలు, పేద, మధ్యతరగతివారు, మహిళలు, రైతులను కలుసుకుంటూ ముందుకు సాగిపోతుంటానని చెప్పారు. పలువురు క్రమంగా కలిసొచ్చారు. జేపీ సేవల్ని ప్రభుత్వాలు సరిగా వినియోగించుకోవటం లేదన్న బాధ ఉన్న అనేకమంది పౌరులు స్వచ్ఛందంగా జేపీని అక్కున చేర్చుకునేందుకు పోటీపడ్డారు. ఉన్న వనరుల్లోనే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యాసంస్థల్ని, ఆస్పత్రుల్ని సందర్శిస్తూ జేపీ సురాజ్య యాత్ర కొనసాగింది. ప్రతి జిల్లాలోనూ ముఖ్యమైన అంశాలకు సంబంధించి సమాచారాన్ని సేకరిస్తూ జేపీ ఎక్కడికక్కడ విశ్లేషించారు. పరిష్కారాల్ని సూచించారు. మీడియా కూడా పలుచోట్ల సానుకూలంగా స్పందించింది. కొన్ని జిల్లా ఎడిషన్లలో సురాజ్య కోణంలో విద్య, ఆరోగ్యరంగాల దుస్థితిపై ప్రత్యేక కథనాల్ని ప్రచురించింది.

ఎవరి జీవితంలో వారే హీరోలు. కానీ మన జీవితంలో మనం నాయకులుగా, నాయికలుగా ఉండటమనేది పూర్తిగా మన చేతుల్లో ఉండదు. 30-40శాతం మేర చుట్టూ ఉన్న సమాజం, ప్రభుత్వాల మీద ఆధారపడి ఉంటుంది. మనంతట మనం చేసుకోలేని ఉమ్మడి పనులవి. ఆ 30-40శాతం పనుల కోసం మనం ఎన్నుకున్న ప్రభుత్వాలు రోజుకు రూ. 11,000కోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఈ డబ్బంతా మనం పన్నుల రూపంలో కట్టేది, మన వనరులు లేదా మన పేరు మీద అప్పు తెచ్చినది. ఈ అప్పును మనం కాకపోయినా మన తర్వాతి తరాలైనా తీర్చాల్సి ఉంటుంది. మరి ఇంత ఖర్చు చేస్తుంటే, ప్రభుత్వం ప్రజలకు

అందించాల్సిన కనీస సేవలు– విద్య, ఆరోగ్యం, భద్రత వంటివి కూడా ఇంకా మనలో కోట్లాదిమందికి ఎందుకు అందటం లేదు? .. ఇవన్నీ భారీ ఖర్చుతో కూడుకున్నవో, పరిష్కారాలు లేనివో కావు. ప్రజలకు మంచి చేయాలన్న కాస్త సద్బుద్ధి ఉంటే చాలు, వెంటనే అమలు చేయగలిగినవి. ఇలా వెంటనే చేయగలిగినవి, పెద్దగా ఖర్చు లేనివి, పార్టీలకతీతమైనవి, జనం జీవితాల్ని గణనీయంగా మార్చగలిగినవి అయిన ఆరు అంశాలను (నాణ్యమైన విద్య, ఆరోగ్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల్లేని సేవలు, చట్టబద్ధపాలన, స్థానిక ప్రభుత్వాలైన మునిసిపాలిటీలు, పంచాయతీలకు నిధులు అధికారాలు, వ్యవసాయం లాభసాటి) లక్ష్యాలుగా చేసుకుని సురాజ్య యాత్రను నిర్వహించారు. ఈ ఆరు లక్ష్యాల్లోనే రిజర్వేషన్లు, ఉపాధి, భూముల రికార్డులు, మహిళల భద్రత, న్యాయసంస్కరణలు సమ్మిళితంగా ఉంటాయి. (వీటిలో కొన్ని లక్ష్యాలతో 2012 డిసెంబర్‌లో జేపీ సురాజ్య నిరాహార దీక్షను చేసిన సంగతి గుర్తుండేవుంటుంది).

వాస్తవ పరిస్థితుల్ని, సురాజ్య లక్ష్యాల్ని వివరించాక ప్రజలతో చర్చించి పరిష్కారాలను రూపొందించాలన్నది తాజా సురాజ్య యాత్రలో జేపీ ప్రయత్నం. కానీ చాలాచోట్ల ప్రజలు వినటానికే తప్ప చర్చలో భాగస్వాములయ్యేందుకు ముందుకు రాలేదు. దీంతో జేపీయే ప్రశ్నలు అడుగుతూ సమాధానాలు రాబడుతూ చర్చను పరిపుష్టం చేసేందుకు ప్రయత్నించారు. ఇలా ప్రతి చోటా క్రమంగా చర్చ పుంజుకుని సమగ్రతను సంతరించుకుంది. కొత్తతరానికి ప్రతినిధులైన విద్యార్థులైతే అద్భుతంగా స్పందించారు.

ప్రతిచోటా యువతలో, చాలామంది ఇతర వయసుల ప్రజల్లో ఎన్నో ఆశలు, ఆకాంక్షలు కనిపించాయి. తాము ఎదగటానికి ఎన్నో అవరోధాలున్నాయని వారికి అర్థమవుతోందిగానీ, లోపం ఎక్కడుంది? పరిష్కారంగా ఏం చేయాలి? అన్నవి మాత్రం అర్థం కావటం లేదు. దాంతో నిస్సహాయత, బేలతనం ఆవరిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో పాలకుల్ని, అధికారుల్ని శాసించాల్సిన ప్రజలు చేయిజాచి అర్థించేవారుగా మిగిలిపోతున్నారు.

ప్రభుత్వాలు మన పేరు మీద రోజుకు రూ. 11వేల కోట్లు ఖర్చు చేస్తున్నాయి, కేంద్ర బడ్జెట్ నుంచి రాష్ట్రాలకు నూటికి రూ. 51 వస్తున్నాయి, పన్నుల డబ్బులోనైతే మూడు రూపాయలకు రెండు రూపాయలు రాష్ట్రానికి వస్తున్నాయి, ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే ఏడాదికి ఒక్కో పౌరుని పేరు మీద రూ. 30,000 ఖర్చు చేస్తోంది, అందులో పంచాయతీలకు ఇస్తున్నది వెయ్యికి కేవలం ఒక్క రూపాయి (అంటే మొత్తం రూ. 32 మాత్రమే) వంటి వివరాల్ని జేపీ చెబుతున్నప్పుడు ప్రజలు విస్తుపోయారు.



ఎగుమతుల్ని తగ్గిస్తూ, పప్పుదినుసులు, వంటనూనెల దిగుమతులను పెంచుతూ పాలకులు అనుసరించిన విధానాల వల్ల గత మూడేళ్లలోనే రైతులకు రూ. 4,00,000 కోట్ల రూపాయల డిమాండ్ పడిపోయి నష్టం వాటిల్లిందని గణాంకసహితంగా వివరించినప్పుడు రైతులేకాదు, మిగతా ప్రజానీకం కూడా బిత్తరపోయారు.

ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న ఒక్కో విద్యార్థి మీదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏడాదికి రూ. 60,000 ఖర్చు చేస్తున్నా ఫలితాలు రావటం లేదు. 8వ తరగతిలో అక్షరాలు చదవటం, చిన్న లెక్కలు చేయటం రానివారు రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఉన్నారు. అదే కొన్ని స్కూళ్లలో రూ. 30వేలకే మంచి చదువు అందుతోంది. ఏమిటి తేడా? ఎందుకు మనం సరిదిద్దుకోలేకపోతున్నాం? అని జేపీ లేవనెత్తిన ప్రశ్నలు ఆలోచింపచేశాయి.

మనం ప్రతి చోటా అవే అంశాల్ని చెబుతుంటే, ప్రజలకు బోర్ కొడుతుందేమో, మీడియాలో కవరేజీ కష్టమవుతుందే మోనని తొలుత సందేహించిన లోక్‌సత్తావాళ్లు కూడా సంక్షోభం తీవ్రతను చూశాక పరిష్కారాల్ని మళ్లీ మళ్లీ చెప్పాలని ప్రోత్సహించారు.

భారత్‌లో ఒక రోగిని వైద్యుడు పరీక్షించే సగటు సమయం 2 నిమిషాలైతే, ఒక్కో ప్రభుత్వాస్పత్రిని పరిశీలించటానికి జేపీ గంటన్నరకు పైగా సమయాన్ని వెచ్చించారు. వైద్యసిబ్బంది, రోగులు, రోగుల బంధువులు సహా సంబంధితులందరితో వివరంగా మాట్లాడారు. అన్నిటినీ కాగితాల మీద నమోదుచేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రయివేటు రంగంలో కంటే ఎక్కువ పని జరుగుతోందని, పెట్టిన రూపాయికి ఐదు రెట్లు, పది రెట్లు కూడా పనిచేస్తున్నా నిపుణులైన వైద్యులకు తగిన జీతభత్యాలు లేవని జేపీ గుర్తించారు. సాధారణంగా ప్రైవేటు రంగంలో ఇచ్చే జీతాలకన్నా ప్రభుత్వంలో అదే పనికి జీతం నాలుగైదు రెట్లు ఎక్కువ ఇస్తుంటారు. కానీ జనం జీవితాలకు సంబంధించిన వైద్య వృత్తిలో మాత్రం అందుకు విరుద్ధంగా పాలకులు వ్యవహరిస్తున్నారు. పనికిమాలిన ఉద్యోగాల్లో లక్షల కొద్దీ జీతాలిచ్చి మేపుతూ, డిమాండ్ వున్న, ప్రాణం పోసే వృత్తిలో ఉన్న నిపుణులకు మాత్రం నెలకు కేవలం

రూ.40,000-50,000 జీతమిస్తే.. ఇక ముందు ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేయటానికి వైద్యులే మిగలరని సురాజ్య యాత్రలో జేపీ హెచ్చరించారు. ప్రజలకు మంచి వైద్యాన్ని అందించటం ఇష్టంలేకే ప్రభుత్వాలు ఇలా పిచ్చిపిచ్చి విన్యాసాలు చేస్తున్నాయని, ఈ తప్పును ఇప్పటికైనా దిద్దుకుంటేనే దేశంలో పేదరికం తగ్గుతుందని స్పష్టంచేశారు.

ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన చికిత్సలకు స్కీముల్ని ప్రకటించి, అదే వైద్యాన్ని అంతకంటే అనేకరెట్లు తక్కువ ఖర్చుతో చేసే ప్రభుత్వ వైద్యశాలలకు మాత్రం నిధులు లేకుండా చేయటం ఒక ఒరవడిలా ఉందని జేపీ పరిశీలనలో తేలింది. వివిధ స్కీముల పేరుతో దుర్వినియోగమవుతున్న నిధుల్ని సరైన విధానాలతో ఖర్చు చేసినా.. వైద్య ఆరోగ్య రంగాన్ని తక్కువ ఖర్చుతోనే గాడిలో పెట్టవచ్చని జేపీ భావిస్తున్నారు.

చిత్తూరు జిల్లా తంబళ్లపల్లెలో నేత కార్మికులకు పనిదొరికితే రోజుకు వచ్చే ఆదాయం రూ.300. అదే వారికి ముడిసరకులకు ముద్ర రుణాలను అందిస్తే, వారు తయారుచేసిన పట్టు చీర అమ్మకం ద్వారా వారి ఆదాయం పదిరెట్లు పెరుగుతుంది. ముద్ర రుణాల లక్ష్యం కూడా అదే. కానీ ఏవో సాంకేతిక కారణాలు చూపుతూ వారికి రుణాలు అందనివ్వటం లేదు. ఇలాంటి చిన్న సమస్యలెన్నో ఏళ్ల తరబడి మూలుగుతూ కనిపించాయి. స్థానికంగా ప్రజలు తమంతట తాము చేసుకోగలిగిన చిన్న పనులకు కూడా మంత్రులు, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి స్థాయి వరకూ ఆధారపడాల్సిన పరిస్థితి ఉంటోంది. నియంతృత్వ దేశమైనా మనకంటే చైనా ఎక్కువ అధికార వికేంద్రీకరణ చేసిందని, నెల్లూరు, రాయదుర్గం, శ్రీకాకుళం, భీమవరం, మార్కాపురం వంటి పట్టణాలు చైనాలో ఉండి ఉంటే ఇంకా అభివృద్ధి చెందేవని సురాజ్య యాత్రలో జేపీ వ్యాఖ్యానించాల్సిన పరిస్థితి.

ఇలాగే విద్య, వ్యవసాయం, ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు తదితర అంశాలన్నిటికీ సంబంధించి కూడా సేకరించిన సాక్ష్యాలను, ప్రజలతో చర్చించి రూపొందించిన పరిష్కారాలను తెలుగు రాష్ట్రాల, కేంద్ర ప్రభుత్వాల ముందుంచాలని జేపీ భావిస్తున్నారు. లోక్‌సత్తా చాలా ఏళ్ల నుంచి కోరుతున్నట్టు ప్రజా సేవల హామీకి ఏపీ ప్రభుత్వం చట్టాన్ని తెస్తున్నా, అది కేవలం పారిశ్రామికవేత్తలకే ఎక్కువగా ఉపయోగపడుతుంది. ఆ చట్టాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్య ప్రజల సేవలకూ విస్తరించి, ఫీజు కట్టే ప్రతి పనికీ హక్కుగా సేవలందించే పౌర సేవల హక్కు చట్టం తేవాలి. ప్రభుత్వాల చట్టబద్ధపాలన, పోలీసు, న్యాయవ్యవస్థల సామర్థ్యం వల్లకాకుండా కేవలం మన కుటుంబ వ్యవస్థకున్న బలం వల్ల మనదేశంలో చట్టం ఎంతో కొంత సక్రమంగా నడుస్తోందని, పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో ఈ బలం కూడా క్షీణిస్తోందని ఆయన హెచ్చరిస్తున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటు సహా పట్టణాలు-పల్లెల అంతరాల్ని తగ్గించే చర్యల్ని ప్రతిపాదిస్తున్నారు.

ఇప్పుడు ఆర్థిక శక్తులుగా ఉన్న అనేక దేశాల కంటే ఒకప్పుడు మనం ముందుండేవాళ్లం. ఆసియాలో జపాన్ తర్వాతిస్థానంలో ఉండేవాళ్లం. కానీ స్వతంత్రం వచ్చాక విద్య, ఆరోగ్యం వంటి మౌలిక రంగాల్లో అనుసరించిన అధ్వాన్న విధానాల వల్ల తీవ్రంగా నష్టపోయాం. ఆసియాలోనే మనకంటే పదిపదిహేను దేశాలు ఈవేళ ఎన్నో అడుగుల ముందున్నాయి. అంటే, మన స్వదేశీ పాలకులు.. విదేశీ పాలకుల కంటే కూడా ఘోరంగా దేశప్రజల ఆకాంక్షల్ని అణచివేశారు, అభివృద్ధిని దెబ్బతీశారు.

చివరికి మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌లాంటి వారి చేత చెప్పించుకునే స్థితికి వచ్చాం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కి వచ్చినప్పుడు కూడా గేట్స్.. విద్య, ఆరోగ్య రంగాల్లో మన ప్రభుత్వాల దిగ్భ్రాంతికర వైఖరిని ప్రస్తావించారు. ప్రజలను నిరుపేదలుగా తయారుచేసే ఆరోగ్య విధానాన్ని అనుసరిస్తున్నారని హెచ్చరించారు. సింగపూర్ నేతలు, గేట్స్‌లాంటి వాళ్ల పక్కన కూర్చుని ఫోటోలు దిగటానికి పోటీపడే ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి కనీసం ఇప్పటికైనా వారి మాటలను ఆలకిస్తారా? విద్య, ఆరోగ్యాలను బాగు చేసేందుకు ప్రయత్నం ప్రారంభిస్తారా? ఓట్లు, సీట్లు లేకుండానే ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు సాధించినదానికంటే ఎక్కువ విజయాల్ని లోక్‌సత్తా సాధించింది. 3 కీలక రాజ్యాంగ సవరణల్ని, 6 చట్టాల్ని, ఏడెనిమిది ప్రధాన విధాన నిర్ణయాల్ని సాధించి చూపింది. చిట్టచివరి పౌరుని కూడా ఆలోచింప చేయగలగటమే నిజమైన విప్లవమని అధికారం లక్ష్యంగా కాకుండా.. మార్పే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తోంది. చేయాల్సిన పనితో పోలిస్తే చేసింది తక్కువనే భావనతో లోక్‌సత్తా తన గురించి తాను తక్కువ ప్రచారం చేసుకుంటుంటుంది. ఏమీ చేయకుండానే ప్రగల్భాలు పలికే పాలకులు, నేతలు ఎప్పుడు నేర్చుకుంటారు?

"దేవుడున్నాడో లేడో నాకు తెలియదు. కానీ పాపం అనేది ఉంది. నివారించదగ్గ బాధల్ని తొలగించకుండా, వివక్షలేకుండా ఎదిగే అవకాశాల్ని ప్రతి బిడ్డకూ అందించకుండా ఒక సమాజంగా మనం ఎంతో పాపం చేస్తున్నాం" అని జేపీ తరచూ హెచ్చరిస్తుంటారు. వేల ఏళ్ల సంస్కృతీ సంప్రదాయాల వారసత్వమున్నా, ఎన్ని తీర్థయాత్రల్ని చేసినా, ఎన్ని ఎన్నికల్లో తిరుగులేని విజయాల్ని సాధించినా పోయే పాపం కాదిది. సురాజ్య యాత్ర ప్రతిపాదిస్తున్న లక్ష్యాలను సాధించుకోవటమే ఆ సామాజిక, రాజకీయ, పాలనా సంక్షోభం నుంచి విముక్తికి ఏకైక మార్గం.

*ఆంధ్రజ్యోతి సౌజన్యంతో...* ★

# విశాఖపట్నంజిల్లాలో జేపీ సురాజ్య యాత్ర న్యూస్ క్లిప్పింగ్స్


పార్టీలకతీతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేద్దాం

ప్రజల సమస్యలు వినేందుకే సురాజ్య యాత్ర

తెలుగుభాషకు సాధికారత కల్పించాలని జేపీకి వినతి

విద్యా వ్యవస్థలో మార్పు రావాలి

రైతులకు ఆదాయం పెంచేలా

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి: జేపీ

EXPRESS READ

**JP launches Surajya Yatra**

Visakhapatnam: Good governance is in the hands of people as they have the power to vote, said Lok Satta Jayaprakash Narayan after launching his 100-day-long "Surajya (Saadhana) Yatra" Gajuwaka on Friday. The yatra will cover all 13 districts. JP also visited the ESI Hospital and interacted with patients. Earlier, JP shared his views on various political and non-political issues. ENS

ప్రజల్లో చైతన్యంతోనే సుపరిపాలన సాధ్యం

నిర్మాణాత్మక మార్పులు జరగాలి

రైతన్న కోసమే రైవాడ జలం

డాక్టర్ జయప్రకాష్ నారాయణ

పాలకుల్లో చిత్తశుద్ధి కరువు

వారి పక్షాన పోరాడుతా ..!

ఆర్థిక సంక్షోభమంటూనే సర్కారు దుబారా ఖర్చు

సురాజ్య ఉద్యమంలో పాలుపంచుకోండి

Unite for corruption-free governance: Lok Satta

ఆరిలోవ జెపి సురాజ్యయాత్ర

ఓటర్లకు ప్రభుత్వాలు జవాబుదారీ

దేశ ప్రగతికి యువత ముందుకు రావాలి

దేశ భవిష్యత్తుకు నిర్దిష్ట మార్పులు అవసరం

'కూరగాయల' రైతులను

ప్రజల్లో చైతన్యంతోనే సుపరిపాలన సాధ్యం

విద్యారంగాన్ని విస్మరించిన ఎన్డీయే

మౌలిక వసతులు పొందడానికి ప్రయత్నించాలి

రైవాడ నీరు రైతులకే

సురాజ్య స్థాపనలో భాగస్వాములుకండి

స్ఫూర్తిదాయకంగా ఉద్యమాలు

# తూర్పుగోదావరి జిల్లాలో




సుపరిపాలన అందించాలి

ఆధునికతను అందుకోవాలి

రిజర్వాయర్‌పై

'సురాజ్య' సాధనే ధ్యేయంగా

బీజేపీ పాలనలో కనీస అభివృద్ధి కూడా లేదు

అవినీతిపరులకు అధికా

తోటపల్లి ప్రాజెక్టును పరిశీలించిన జయప్రకాష్ నారాయణ

ఉద్యోగ కల్పన దిశగా పరిశ్రమలకు రాయితీలు కల్పించాలి

బీజేపీ పాలనలో కనీస అభివృద్ధి కూడా లేదు

విజయనగరం జిల్లాలో

దేశంలో పెరిగిన దాడులు

● లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ

ప్రజలకు మెరుగైన జీవనం కల్పించాలి

విద్యా వ్యవస్థ నిర్వీర్యం!

విద్యను పటిష్ట పరచాలి

చిట్టివలస జూట్‌మిల్లును తెరిపించాలి

యువత భాగస్వామ్యం

జనం కోసం జేపీ సురాజ్యయాత్ర

జ్యూట్‌మిల్లు సమస్య పరిష్కారానికి కృషి

పరిశ్రమల స్థాపనకు వ్యతిరేకం కాదు

● లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణ


అవినీతిని అంతం చేసే రోజు రావాలి
కిడ్నీ వ్యాధిపై పరిశోధనకు ప్రాధా
వనరులున్నా ఉత్తరాంధ్ర వెనుకబాటే
దేశాభివృద్ధిలో యువ ఇంజినీర్లే కీలకం
అన్నిహంగులు కల్పిస్తే
రిమ్స్‌లో కార్పొరేట్ సేవలు
విద్యార్థులతో మాట్లాడుతున్న జయప్రకాశ్ నారా
ప్రభుత్వ ఉద్యోగాల పట్ల
మమకారం తగ్గాలి
శ్రీకాకుళం జిల్లాలో
ఎక్కడ జనం ఉంటారో
అక్కడే నిధులు ఉండాలి
ఆరోగ్య వ్యవస్థ లోపాలమయం
రాష్ట్రంలో దారుణ స్థితి
రాష్ట్రాలు మిథ్యగా మారాయి
విద్యావ్యవస్థలో మార్పుతోనే దేశాభివృద్ధి
గ్రామాలు ఆర్థికంగా అభి
చరిత్రలో చిరస్థాయిగా 'కారా'
అవినీతి నిరోధక చట్టంలో మార్పులు...
మంచి పరిణామం కాదు
సమాజానికి నడుం బిగిద్దాం
ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇ


JP accuses parties of dividing people

'Improve facilities in govt hospitals'

స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి

విద్యావిధానం అమలులో ప్రభుత్వం విఫలం

అరుదైన దీపాలతో సమాజంలో వెలుగులు నింపిన దార్శనికుడు

అత్యున్నత స్థానానికి జాతీయ షో

రాజకీయం మహాడ్రామా!

ఆరోగ్యానికి ... శాతం నిధులు

యువతతో మార్పు

మీ జీవితానికి మీరే హీరోలు...

నిధులున్నా.. అభివృద్ధి జాడే లేదు

సాంఘిక సంక్షేమంపై దృష్టి పెట్టాలి

ఉండి ప్లస్

భారత్‌లోనే అవినీతి ఎక్కువ

డిజిటల్ అక్షరాస్యతపై దృష్టి సారించాలి

'Improve facilities in govt hospitals'

EXPRESS NEWS SERVICE

పశ్చిమ గోదావరి జిల్లాలో

సురాజ్య స్థాపనే లక్ష్యం

ఏలూరు సిటీ

చట్టబద్ధ పాలనతో ప్రజలకు న్యాయం : జేపీ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి

• డాక్టర్ జయప్రకాష్ నారాయణ్

పాత్ర కీలకం

విభజించు-పాలించు విధానం విడనాడాలి

విద్య, వైద్య రంగాలను విస్మరించిన ప్రభుత్వం

చిన్నప్రయత్నంతోనే పెద్ద మార్పు : జేపీ

యువతే దేశానికి కీలకం

విద్య, వైద్య రంగాలకు నిధుల కేటాయింపులు లేవు



మాట్లాడుతున్న జయప్రకాష్ నారాయణ
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి
ముందుకు రండి
మదనపల్లె టౌన్
సంపద సృష్టించే శక్తి యువతకే సాధ్యం: జయప్రకాష్ నారాయణ
ప్రాథమిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయాలి
లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్‌నారాయణ
చిత్తూరు జిల్లాలో
సంపద సృష్టించే శక్తి యువతదే
విద్యార్థులు ఒత్తిడి లేని విద్యనభ్యసించాలి
పెద్దనోట్ల రద్దుతో
ప్రజలు నష్టపోయారు
ప్రభుత్వ విధానాలే రైతులను నట్టేట ముంచుతున్నాయి..!
ప్రజా చైతన్యానికే సురాజ్య యాత్ర
దేశంలో వ్యవసాయ సంక్షోభం సృష్టించింది ప్రభుత్వాలే
లంచం ఇస్తే జైలట..
లేకపోతే పట్టించుకోరు


JP's call to revamp education system
పాలకుల పాపాలవల్లే...
సంక్షోభంలో వ్యవసాయ రంగం
ప్రజారోగ్యంపై ప్రభుత్వం అశ్రద్ధ
విద్య, వైద్య రంగాలు నిర్వీర్యం
అట్టడుగు స్థాయికి అందని ప్రభుత్వ నిధులు
మారని బతుకులు
పరిశ్రమల స్థాపనతోనే ఉపాధి
రైతులతో జేపీ ముఖాముఖి
అనంతపురం జిల్లాలో
పన్ను వసూళ్లేనా.. ప్రజారోగ్యం పట్టదా?
నాణ్యమైన విద్యతో పేదరికాన్ని జయించవచ్చు
రాయదుర్గం
ప్రజారోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం
పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి: జేపీ
ప్రజలకు మంచి వైద్యం ప్రభుత్వ బాధ్యత
భవిష్యత్తు కాపాడుకో..
ప్రజారోగ్యంపై ఎక్కడా లేనంత నిర్లక్ష్యం
'సర్వీస్ గ్యారెంటీ' చట్టం ఏర్పాటు చేయాలి
ఆరోగ్యం కోసం ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చు చేసేది
మనమే
పెద్దపీట వేయాలి
పెద్ద జబ్బు
నీటి పరిరక్షణ చర్యలు చేపట్టాలి
ప్రశ్నించు.. మార్పు సాధించు!
మొక్కుబడిగా చదివితే



'Pvt hospitals looting money through NTR Vaidya Seva'
Loksatta attacks govt on NTR Vaidya Seva
అవినీతిని పెంచి పోషిస్తున్న మోడీ
అవినీతిని నిర్మూలిస్తేనే మార్పు
సులభమైన పద్ధతులతో..
గూడూరు
ఆంధ్రజ్యోతి
పౌరసేవలు
మన హక్కు
● ప్రజా చైతన్యానికి 'సురాజ్య' ఉద్యమం
● సుస్థిర ప్రజాస్వామ్యంపై దృష్టి పెట్టాలి
● ఆఫీసుల్లో ప్రతి లంచమేనా?
● పనుల్లో ఆలస్యమైతే పరిహారమివ్వాలి
● లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జేపీ
నెల్లూరు జిల్లాలో
రోగులకు మెరుగైన వైద్యసేవలు
ప్రభుత్వాలు విఫలం
శాస్త్రీయ ఆలోచనలతోనే మార్పు
సమాజంలో వైద్య వృత్తికి ఎనలేని గౌరవం
❖ ఖాళీలను భర్తీ చేయకపోవడం బాధాకరం
❖ పెద్దాసుపత్రిలో రోగులను పరామర్శించిన జేపి
ఆర్థిక రంగం కుదేలు
సురాజ్య యాత్ర


Corruption can be eliminated with technology: Jayaprakash
Stresses the need for Service Guarantee Act to make it compulsory for officials to deliver services in a specified time
ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు ఉం
- జయప్రకాష్‌నారాయణ
కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జయప్రకాష్ నారాయణ
పేదల అభ్యున్నతికే
సురాజ్యయాత్ర
లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు
డాక్టర్ జయప్రకాష్‌నారాయణ
మన కందుకూ
ఒంగోలు రిమ్స్‌లోని బేబీ కేర్ విభాగాన్ని పరిశీలిస్తున్న లోక్‌సత్తాపార్టీ అధ్యక్షుడు జయప్రకాష్‌నారాయణ
దేశంలో
విద్యార్థుల
ప్రజలకు
లేదనుకుం
పాలకుల తీరుతోనే రైతులకు నష్టాలు: జేపీ
మార్పే మా లక్ష్యం
ప్రకాశం జిల్లాలో
విద్యతోనే పేదరికం
స్వరాజ్యం వచ్చింది.. సురాజ్యం రావాలి..
లగొండను వేగంగా పూర్తి చేయాలి
ద్యా వ్యవస్థ నిర్వీర్యం
విద్య వైద్యం అందితేనే అభివృద్ధి
ఆస్పత్రుల బాగుతోనే మెరుగైన వైద్యం
విలువలతో కూడిన విద్యనందించాలి
అవినీతి అంతానికి యువత సిద్ధం కావాలి
జిల్లా అభివృద్ధికి
పోర్టు నిర్మించాల్సిందే..
స్థితిమంతులకు
రిజర్వేషన్లు వద్దు!
లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జేపీ


'Ample scope to establish m
plants in the country'
JP's call to end corruption in so
EXPRESS NEWS SERVICE
కడప ఉక్కుకు జేపీ జై!
మన వనరులను మనమే
ప్రభుత్వ వైద్య కళాశాలలపై నిర్లక్ష్యం తగదు
లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణ
వివరాలు 14లో
కడప రిమ్స్ వైద్యకళాశాలలో మెడికోల సమావేశంలో
పరిజ్ఞానంలేని చదువు వ్యర్థం...జేపీ
ఉద్యోగాల కోసం ఎదురుచూస్తే సమయం వృథా
కావడం
మార్నింగ్ వాక్
కడప జిల్లాలో
అవినీతి రహిత పాలనతోనే
ఆంధ్రజ్యోతి
Mon, 27 November 2017
epaper.andhrajyothy.com//c/24031493
పాలకుల పాపమే రైతులకు శాపం
తల్లిదండ్రులు ఆడపిల్లలను చులకనగా చూడవద్దు..
లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ
రహిత పాలన అం
బాలికలు అన్ని రంగాల్లో
సామాన్యులకు విద్య, ఆరోగ్యం
మతం పేరుతో ప్రజలను
సాగునీటికి ఎత్తిపోతల పథ
జయప్రకాష్‌నారాయణ చర్చాగోష్ఠి
దేశంలో నెలకు 11 లక్షల మంది ఉపాధి
విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న
హాజరైన యువకులు, విద్యార్థులు
రాజంపేట, నవంబర్ 25

# కర్నూలు జిల్లాలో




## JP interacts with farmers at market yard

**Kurnool:** Lok Satta Party founder Jayaprakash Narayan on Monday visited Agriculture Market Yard here and interacted with the farmers. He said that he has started a two-day 'Surajya Yatra' to know about the problems of farmers. He asked them about the price being given to their produce by the market officials and the facilities provided to them. Some of the farmers told Jayaprakash Narayan that despite remunerative prices fixed to their produce by the government, they were being robbed by the commission agents and middlemen. They are not even getting half of the support price, lamented the farmers. After interacting with farmers, he also spoke with the market yard officials and enquired about the prices of various produce brought to the market yard. He along with the market yard officials toured the entire market area. He said that the farmers are incurring more losses due to the middlemen and commission agents than from nature. This system need to be streamlined by the government, he demanded.

## గిట్టుబాటు ధరపై చేతులెత్తేస్తున్నారు

● లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ

ఆదోని రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త

ప్రకృతి వైపరీత్యం మూలంగానే రైతుల దిగుబడులకు గిట్టుబాటు ధరలు రావడం లేదని పాలకులు చేతులెత్తేస్తున్నారంటూ లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ ఆరోపించారు. సురాజ్య యాత్రలో భాగంగా మంగళవారం ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా యార్డులోని రైతులతో ఆయన ముఖాముఖి మిగతా 3లో

రైతుల సమస్యలు తెలుసుకుంటున్న లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ

సురాజ్య జనచైతన్యయాత్ర కార్యక్రమంలో నగరంలోని సిల్వర్‌జూబ్లీ కళాశాల విద్యార్థులతో సోమవారం ముఖాముఖీ కార్యక్రమం జరిగింది. ఇందులో లోక్‌సత్తా నాయకుడు జయప్రకాష్ నారాయణ పాల్గొని ప్రసంగించారు. అనంతరం కర్నూలు మార్కెట్ యార్డును సందర్శించి రైతులకు సమస్యలు అడిగి తెలుసుకుని, అధికారులతో సమావేశమయ్యారు.


గుంటూరు జిల్లాలో
JP launches 'Surajya' yatra
THE HANS INDIA
స్వరాజ్యం వచ్చినా
2019 కల్లా 'పోలవరం' పూర్తిచేయాలి
కేంద్రం, రాష్ట్రంలో పెరుగుతున్న అవినీతి : జయప్రకాష్
నాణ్యమైన విద్యలో ప్రభుత్వ
పౌరులుగా ఎదిగే చదువు కావాలి
చిన్న పట్టణాలు అధిక అభివృద్ధి సాధించాలి
దేశానికి మరమ్మతు అవసరం
పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పించాలి
బడ్జెట్‌లో ఆరోగ్యానికి నిధులు పెంచాలి : జేపీ
నాణ్యమైన విద్యతోనే అవినీతి నిర్మూలన
లాభసాటిగా మార్చే బాధ్యత మీదే

# కృష్ణా జిల్లాలో



Lok Satta chief attributes farm crisis to faulty policies of government

Surajya Yatra by Jayaprakash Narayan enters Krishna district

Don't politicise Polavaram

Don't make Polavaram project a political issue, says JP to Centre & AP government

రాజకీయం ఒక వ్యాపా...

సమన్వయం లోపంతో పోలవరం ఆలస్యం

2013 భూసేకరణ చట్టం సరికాదు: జేపీ

మేధస్సును వెలికి తీసే విద్య కావాలి

చిత్తశుద్ధి ఉంటే మెరుగైన పాలన

విషయ పరిజ్ఞానం ఉంటే ఏదైనా సాధించవచ్చు

లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ

ప్రకృతి కాదు.. పాలకులే కారణం..!

సమష్టిగా కృషిచేస్తే 2019 నాటికి పోలవరం పూర్తి

వేదికగా పయనం

పోలవరంపై రాజకీయమా?: జేపీ

ప్రశ్నించడం అలవరచుకోండి

ప్రభుత్వానికి అధికారులంటే భ...

లోక్‌సత్తా పార్టీ అధినేత జేపీ మాటలతో "జనం కోసం సురాజ్య యాత్ర"

విద్యను నైపుణ్యంతో అభ్యసించాలి

కాపు రిజర్వేషన్ బిల్లు చట్ట విరుద్ధం: జేపీ

పాలకుల విధానాల వల్లే వ్యవసాయ సంక్షోభం: జయప్రకాష్ నారాయణ

పార్టీలకు అతీతంగా సమైక్య కృషితోనే గ్రామాల అభి...

## 'సేవలు లేని పన్నులతో చట్టబద్ధ దోపిడీ చేస్తున్న పాలనపై సురాజ్య భేరి'

# అంతం కాదిది ఆరంభం

- బండారు రామ్మోహనరావు




**ఆంధ్రప్రదేశ్‌లో సురాజ్య యాత్ర ముగిసింది. అసలు పని ఇప్పుడే మొదలైంది. సెప్టెంబర్ నుంచి సాగిన ఈ సురాజ్య యాత్రలో లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్‌తో నేనూ కలిసి సాగటం నాకు గర్వకారణం. సమాజం గురించి ప్రత్యక్షంగా మరోసారి తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగపడిన ఈ పర్యటన విశేషాలు, గమనించిన కొన్ని అంశాలతో ఒక రిపోర్ట్.**

ఆరు లక్ష్యాలూ (విద్య, ఆరోగ్యం, హక్కుగా పౌరసేవల చట్టం, చట్టబద్ధపాలన, స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు, నిధులు, లాభసాటి వ్యవసాయం), నాలుగు వర్గాల ప్రజల (యువత, మధ్యతరగతి, దళితులు-పేదలు, రైతుల)తో మమేకం కావడానికి ఉద్దేశించిన ఈ సురాజ్య యాత్ర సెప్టెంబర్ 15, 2017న విశాఖపట్నం జిల్లాలో మొదలైంది.

లోక్‌సత్తా ఉద్యమ లక్ష్యం ప్రజల్ని ప్రభువులను చేయడం! అందుకే ప్రజలే ప్రభువులు నినాదంతో లోక్‌సత్తా ఏర్పడింది. స్వచ్ఛమైన, ఆచరణసాధ్యమైన ప్రజాస్వామ్య ఉద్యమంగా గత ఇరవైఒక్క ఏళ్లుగా ప్రపంచంలో ఎక్కడాలేనంత సువిశాల, సంక్లిష్ట సమాజం మీద ప్రభావం చూపించింది, చూపుతూ వస్తోంది. స్వచ్ఛమైన పాలన కావాలంటే స్వచ్ఛమైన రాజకీయం ఉండాలని, రాజకీయం పవిత్రవ్యాసంగమని పదేపదే పేర్కొంది. క్లీన్ పాలిటిక్స్ ద్వారా గుడ్ గవర్నెన్స్ సాధించే దిశగా లోక్‌సత్తా సాగింది. దీర్ఘకాలికమైన క్లీన్ పాలిటిక్స్ లక్ష్యం వైపు కొనసాగుతూనే.. మంచిపాలనకు అవసరమైన ఆరు లక్ష్యాల దిశగా ప్రయత్నాన్ని ముమ్మరం చేసింది.

సురాజ్య లక్ష్యాలు స్పష్టంగా సూటిగా ఉన్నాయి. అయినా ఆయా రంగాల్లో ఏం జరుగుతోందీ, ఆయా రంగాల్లోవారి అనుభవాలు, క్షేత్రస్థాయి వాస్తవాలు తెలుసుకుని ప్రభుత్వానికి పరిష్కారాలు అందించటానికి ఈ యాత్ర ఎంతో ఉపయోగపడింది. విద్య, ఆరోగ్యాలనే తీసుకుంటే.. ప్రాథమిక పాఠశాల మొదలు పీజీ విద్య దాకా విద్యార్థినీ విద్యార్థులతో సమావేశాలు జరిగాయి. మెడికల్, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఇతర వృత్తివిద్యాకోర్సుల విద్యార్థులతో జేపీ మమేకమయ్యారు. న్యాయసంస్కరణల విషయంలో, చట్టబద్ధపాలన కోసం చేయాల్సిన స్థానిక కోర్టుల ఏర్పాటు వంటి అంశాలపై కాకినాడ,

## ప్రభుత్వంలో ఉన్న గాడిదలకు బుద్ధివచ్చేలా రాయండి..

## ఇచ్ఛాపురం బాలికల జూనియర్ కళాశాల దుస్థితికి చలించిన జేపీ

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం బాలిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను పదేళ్ల క్రితం జేపీ సందర్శించారు. అప్పుడు చెట్ల కింద చదువుకుంటున్న పిల్లల్ని చూసి జేపీ ఆవేదన చెందారు. ఇప్పుడు అదే కళాశాలను సురాజ్య యాత్రలో భాగంగా సందర్శించి షాక్ తిన్నారు. మునిసిపల్ హైస్కూల్ ఆవరణలోని నాలుగు పాడుబడిన గదుల్లో తరగతుల్ని నడుపుతున్నారు. 700మంది పిల్లల్ని వాటిల్లో కుక్కారు. అంటే గదికి 180మంది. లెక్చరర్ నిలబడితే బోర్డు మీద రాసి ఇటు తిరగటానికి ఖాళీ ఉండదు. టాయిలెట్లు లేక ఊరి నుంచి వచ్చిన దగ్గర్నుంచి మళ్లీ ఊరికెళ్లేదాకా ఉగ్గబట్టుకుని విద్యార్థినులు కొత్త రోగాలు తెచ్చుకుంటున్నారు. పదేళ్లలో సాధించిన ఈ ఘనకార్యాన్ని చూసి 'ప్రభుత్వంలో ఉన్న గాడిదలకు బుద్ధి వచ్చేలా రాయండి' అని ఆగ్రహం, ఆవేదనతో జేపీ మీడియాను కోరారు. కళాశాల దుస్థితిని చూసి చలించిన సురాజ్య ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ విష్ణుమూర్తి అప్పటికప్పుడు రూ. 10,000 విరాళాన్ని ప్రకటించి ప్రిన్సిపల్‌కు అందచేశారు. స్వచ్ఛంద సేవాసంస్థ నడుపుతున్న రామానాయుడు తన వంతుగా లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఇచ్ఛాపురం వీధుల్లో బిచ్చమెత్తుకునైనా ఈ కళాశాలను బాగు చేయాలని, అప్పుడుగానీ ప్రభుత్వానికి బుద్ధిరాదని జేపీ పౌరసమాజాన్ని కోరారు.

రాజమహేంద్రవరం సహా పలుచోట్ల న్యాయవాదులతో బార్ అసోసియేషన్‌లలో సమావేశాలు జరిగాయి. వ్యవసాయంలో కష్టనష్టాలను గమనించడానికి, క్షేత్రస్థాయిలో పర్యటనలు, సాగునీటి ప్రాజెక్టుల సందర్శన జరిగింది. ప్రాజెక్టుల వద్ద చాలా లోతుగా రైతులతో జేపీ చర్చ చేసి స్థానిక అధికారులు, కలెక్టర్ల వద్ద పరిష్కారమయ్యే అంశాలను వెంటనే వారి దృష్టికి తీసుకెళ్తానని, పైస్థాయి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మార్కెట్లలో అస్తవ్యస్త పరిస్థితులపైనా రైతులు, వ్యాపారులతో మాట్లాడి జేపీ నిర్దిష్ట పరిష్కారాలను సూచించి తన వంతు తోడ్పాటుకు భరోసా ఇచ్చారు.

ఆరోగ్యరంగంలో సమస్యల పరిష్కారానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలుకొని కమ్యూనిటీ, ఏరియా ఆస్పత్రులు, జిల్లా కేంద్ర, బోధనాస్పత్రులను రాష్ట్రంలోని 13 జిల్లాల్లో (ఇప్పుడు జరుగుతున్న కృష్ణా సహా) జేపీ సందర్శించారు. అలాగే యువజన సంస్థలు, గ్రామస్తులతో మమేకమై చేస్తున్న స్వచ్ఛంద సేవలను గమనించాం. మధ్యతరగతి కాలనీల్లో మౌలిక సౌకర్యాల పరిశీలన, మార్నింగ్ వాకర్స్‌తో సురాజ్య కబుర్లు కార్యక్రమాల్లో పాల్గన్నాం. బ్యాడ్మింటన్ లాంటి ఆటలాడుతూ సురాజ్య లక్ష్యాల గురించి ప్రచారం చేశాం. చల్లని సాయంత్రాలు ఆయా పట్టణాల్లోని ప్రముఖులు, పెద్దలు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, వ్యాపారులు.. ఇలా పలు వర్గాలతో డిన్నర్ మీటింగ్‌లు జరిగాయి. ఉదయం ఆరు గంటలకు మొదలై ప్రతిరోజు రాత్రి పది గంటల వరకూ సాగిన ఈ సురాజ్య యాత్రలో అలుపెరగని శ్రామికునిగా డా॥ జేపీ ఒక్కోరోజు వందల కిలోమీటర్ల ప్రయాణం చేస్తూ సగటున రోజూ ఏడెనిమిది సమావేశాలను అడ్రస్ చేశారు. ప్రతీ సమావేశంలో ఆయా వర్గాలను ఉద్దేశించి ప్రసంగించడమే కాదు.. వారినీ మమేకం చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థల మార్పు గురించి నిర్దిష్టమైన సూచనలిచ్చారు. మంచిని ప్రోత్సహించడం, చెడును దూరం చేయడం కోసం రంధ్రాన్వేషణ చేయటం కాకుండా సమస్యల పరిష్కారాలు చూపటం మీదే కేంద్రీకరించారు.

ఈ సందర్భంగా గమనించిన అంశాలను విశ్లేషిస్తే, మొదటగా విద్య, ఆరోగ్యాలను బేరీజు వేసే.. ప్రభుత్వం విద్యలో ఆంధ్రప్రదేశ్‌లోని 38 లక్షలమంది విద్యార్థులకు రూ. 23వేల కోట్లను 2017-18 విద్యాసంవత్సరానికి ఖర్చుపెడుతోంది. ఈ లెక్కన ప్రతి విద్యార్థి పేరున దాదాపు రూ. 60,000 ఖర్చుచేస్తోంది. అయినా విద్యలో పిల్లలు రాణించటం లేదు. వారికి తెలివితేటలు లేక కాదు. పాస్‌మార్కులు, ర్యాంక్‌లు, డిస్టింక్షన్లు వస్తున్నా అది పనికిరాని చదువుగానే మిగిలిపోతోంది. 'అసర్', 'పీసా' రిపోర్టులను గమనిస్తే ప్రభుత్వ, చాలా ప్రైవేటు బడులలో విద్య ఎంత నాసిరకంగా ఉందో తేటతెల్లమవుతుంది. పీసా సర్వేను గమనిస్తే 2009లో 74 దేశాల మధ్య మనదేశం ఉన్నత పాఠశాల విద్యలో 73వ స్థానంలో నిలవడం సిగ్గుచేటు. "నీ మొహం బాగా లేదు అంటే అద్దం నేలకేసి కొట్టినట్టు" కేంద్ర ప్రభుత్వం ఇక ముందు పీసా సర్వేలో పాల్గనబోమని పారిపోయింది. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? దేశాభివృద్ధికి కీలకమైన ఓ రంగంలో ఇతర దేశాలతో పోల్చుకుని మనల్ని మెరుగుపరచుకోవటం కాస్త ఇంగితజ్ఞానమున్న ఏ ప్రభుత్వమైనా చేయాల్సిన పని. ప్రభుత్వం అలా పారిపోవటం వల్ల మనకు పీసా సర్వేలో తాజా గణాంకాలు అందుబాటులో లేవు.

విద్యలో ప్రజల పన్నుల సొమ్మును అత్యధికంగా ఖర్చు పెడుతున్నా రావలసినంత ఫలితం రాని వైనం ఒక వైపున

**నాటి పెంకుల బడి - నేడు ప్రతిభాసిరి**

సురాజ్య యాత్ర కర్నూలు జిల్లా పత్తికొండ చేరుకుంది. షెడ్యూల్‌లో పొందుపరచని రెండు కార్యక్రమాలు జరిగాయి. అందులో ఒకటి పత్తికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శన. స్థానిక సురాజ్య ఉద్యమ నేత రామ్మోహన్ విద్యార్థినీవిద్యార్థులకు బట్టలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేయటానికి ఆహ్వానిస్తే జేపీ ఆసక్తి చూపలేదు. కానీ నేతల ఒత్తిడితో బడిలోకి అడుగుపెట్టారు. లెక్కలపై ప్రశ్నతో విద్యార్థుల్లో చర్చ ప్రారంభించారు. 1/3, 1/4లో ఏది పెద్దది అని అడిగితే సుష్మ జయని అనే అమ్మాయి చక్కగా ఆన్సర్ చేసింది. రెండు కాగితాల్ని తీసుకుని ఒకదాన్ని మూడు ముక్కలు, మరో కాగితాన్ని నాలుగు ముక్కలు చేస్తే.. మూడు ముక్కలు చేసిందే పెద్దది అవుతుందని లాజిక్, రీజనింగ్‌తో చెప్పింది. ఆ స్కూల్‌లో చాలామంది పిల్లలు జేపీ ప్రశ్నలకు సరైన సమాధానాలిస్తూ ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడారు. ఆ క్రమశిక్షణ, నైపుణ్యాన్ని చూసి ఎంతో సంతోషించిన జేపీ.. ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్యను అభినందించారు. ఇది ఒకనాడు పెంకులబడి అని, ఈవేళ ఆదర్శబడి అని, ఇలాంటి పాఠశాలల నుంచి నేర్చుకునే తీరిక కూడా పాలకులు, అధికారులకు లేదని, దీనిపై ప్రజలు ఆలోచించాలని అన్నారు.

ఉంటే.. మంచి పనితీరును కనబరుస్తున్నా ప్రభుత్వ వైద్యశాలలకు కనీస స్థాయి నిధులు కూడా కేటాయించని దుస్థితి ఆరోగ్య రంగంలో ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి టీచింగ్ ఆస్పత్రుల వరకు అన్ని ఆస్పత్రులనూ సందర్శించాము. ఆయా ఆస్పత్రులలో పనిచేసే డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బందితో మాట్లాడాము. రోగుల నుంచి వివరాలు తెలుసుకున్నాము. ప్రాణం పోసే వృత్తిలో ఉన్న నిపుణులకు ప్రభుత్వం ఇస్తున్న జీతభత్యాలు చూస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. వైద్య నిపుణులకు నెలకు రూ.40,000-50,000 జీతం. నర్సులకు, ఏఎన్ఎంలకు మెటర్నిటీ లీవు లేదు. వారికి అనారోగ్యం వస్తే ప్రభుత్వ పథకాలు ఆదుకోవు. రీఇంబర్స్‌మెంట్ ఉండదు. చాలాచోట్ల ఏఎన్ఎం పోస్టుల భర్తీ లేదు. పారిశుద్ధ్యాన్ని ఔట్‌సోర్సింగ్ చేయటం వల్ల కొన్నిచోట్ల మెరుగ్గా ఉన్నా.. ఇది రోజువారీ కార్యక్రమం కావటంతో సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. ఆస్పత్రుల్లో చాలా చోట్ల సౌకర్యాలు సక్రమంగా లేవు. ఆధునిక పరికరాలు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఒక్కో డాక్టర్ ఓపీ, ఐపీలో రోజూ వందల మంది రోగులను చూడటమంటే ప్రజారోగ్యం ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సిన వేల మంది పేషెంట్లు బోధనాస్పత్రి, జిల్లా ఆస్పత్రులకు తండోపతండాలుగా రావటంతో ఒక్క డాక్టర్ మూడు నాలుగువందలమందిని చూస్తున్న ఆస్పత్రులున్నాయి. దాంతో రోగితో మాట్లాడటం అటుంచి.. రోగి ముఖం చూడకుండానే చీటీ రాయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. రోగుల రద్దీ ఎక్కువ కావటంతో చిన్న పొరపాటు జరిగినా అందుకు విధానపరంగా కారణమైన ప్రభుత్వం మీద కాకుండా.. తెల్లకోటు వేసుకుని ఎదురుగా కనిపిస్తున్న డాక్టర్లు, నర్సుల మీద దాడులకు దిగుతున్నారు. దీంతో రోగి-డాక్టర్ సంబంధం పూర్తిగా క్షీణించిపోయి శత్రుత్వ వాతావరణం పెరుగుతోంది. మానవ సంబంధం కాస్తా అమానవీయంగా మారింది.

ఎంబీబీఎస్ పూర్తయ్యాక రెండేళ్లు కనీసం గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తేనే పీజీ సీటు ఇస్తామనే ప్రభుత్వ షరతుకు అనుగుణంగా కొందరు డాక్టర్లు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేస్తున్నారన్నది వాస్తవం. ఇక పీజీ సీటు వచ్చి పూర్తయిన తర్వాత కూడా గ్రామీణ ప్రజలకు సేవలందిస్తున్న వైద్య నిపుణులకు, ఇంతకు ముందే అనుకున్నట్టు అతి తక్కువ జీతాలను ఇస్తోంది. భవిష్యత్తులో ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేసేందుకు వైద్యులు దొరకకూడదన్నట్టు ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

ప్రభుత్వాస్పత్రుల్లో బెడ్‌కు కేటాయించే డబ్బు కూడా ప్రపంచంలో ఎక్కడా లేనంత తక్కువగా రాష్ట్రంలో ఉంది. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.50లక్షల నుంచి రూ.1కోటి వరకూ అయ్యే బెడ్ ఖర్చుకు మన ప్రభుత్వాలు కేవలం రూ.7-8 లక్షలు కేటాయిస్తున్నాయి. ఇందులోనే అన్ని ఖర్చులూ, వైద్యవిద్య. ప్రభుత్వం ఇప్పుడిస్తున్న బడ్జెట్‌లోని నిధులనే ప్రభుత్వాస్పత్రుల మెరుగుకు, వైద్యసిబ్బందికి సరైన జీతభత్యాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి కేటాయిస్తే చాలు చాలామేర ప్రజలకు మంచి వైద్యం అందుతుంది. ఈ ధర్మసూక్ష్మం కూడా ప్రభుత్వాలకు, అధికారులకు అర్థం కావటం లేదు. దేశవ్యాప్తంగా కూడా ఆరోగ్యరంగంలో ఇదే దుస్థితి కొనసాగుతోంది. గోరఖ్‌పూర్ దుర్ఘటన లాంటివి చెదురుమదురు ఘటనలు కావు. పరిశీలించే శక్తి ఉండాలేగానీ, అవి రోజువారీ విషాదాలు. ఇంత అధ్వాన్నంగా ఆరోగ్యరంగమున్నా పాలకులు ఘనవిజయాలు సాధించినట్టు రోజూ ప్రగల్భాలు పలుకుతుంటారు. జీడీపీలో ఇప్పుడు ఖర్చు చేస్తున్న 1.1శాతం నుంచి ఆరోగ్య వ్యయాన్ని 2శాతం దాకా పెంచితే చాలు.. ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ మంచి వైద్యాన్ని అందించవచ్చు. విప్లవాత్మకమైన మార్పుని

## చిలకలూరిపేట ఎస్సీ హాస్టల్ సందర్శన ఆహ్లాదకర దృశ్యం

ప్రభుత్వ వసతిగృహాలు అధ్వాన్నంగా ఉన్నాయని ఏసీబీయే నివేదిక ఇచ్చింది. అలాంటి నేపథ్యంలో గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో సందర్శించిన ఎస్సీ హాస్టల్ ఎంతో ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచింది. వార్డెన్ రాజబాబు సేవాభావాన్ని, సిబ్బంది పనితీరుని ప్రశంసించిన జేపీ.. పిల్లలకు కాసేపు పాఠాలు చెప్పి స్ఫూర్తిని నింపారు.



ఆరోగ్య రంగంలో తేవచ్చు. ఇందుకోసమే సురాజ్య ఉద్యమం కృషి చేస్తోంది.

ఇక మౌలిక సౌకర్యాల విషయానికొస్తే, దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వాలూ కలిపి మన పన్నుల డబ్బులు, విదేశాల నుంచి తెచ్చిన అప్పులు కలిపి రోజుకు రూ. 11,000కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2017-18 బడ్జెట్ రూ. 1,57,000కోట్లను రాష్ట్ర జనాభాతో భాగిస్తే ఒక్కొక్కరిపై ఏడాదికి రూ. 30,000 ఖర్చు అవుతున్నాయి. ఈ డబ్బంతా ఏమవుతోందో ఎవరికీ తెలియదు. ప్రభుత్వం లెక్కచెప్పదు. ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలకు, పాలకుల సౌకర్యాలు, విలాసాలకు, అవినీతికి, ప్రచార ఆర్భాటానికి ఆస్కారమున్న పథకాలు, తాత్కాలిక తాయిలాలకే మన డబ్బులో అత్యధికం ఖర్చవుతోందన్నది వాస్తవం. సేవలు లేకుండా పన్నులు వసూలు చేయటం చట్టబద్ధ దోపిడీ. ఏ పార్టీ అయినా ఈ దోపిడీని రాష్ట్ర, కేంద్ర పాలకులు చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న పన్నుల్లో ప్రతి మూడు రూపాయలకు ఒక రూపాయిని తను ఉంచుకుని మిగిలిన రెండు రూపాయలను రాష్ట్ర ప్రభుత్వాలకు పంచుతోంది. అప్పులతో కలుపుకుంటే దాదాపు 51శాతం నిధులు కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చేస్తున్నాయి. ఈ లెక్కలు సురాజ్య యాత్ర ప్రారంభించేవరకూ మాకు కూడా అంత నిర్దిష్టంగా తెలియవు. ఆనాడు కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు ఎన్టీరామారావు, బిజూపట్నాయక్, కరుణానిధి, రామకృష్ణహెగ్డే, ఫరూక్ అబ్దుల్లా కేంద్రంపై పోరాడి సాధించిన నిధులు ఇప్పుడు పెద్దఎత్తున రాష్ట్రాలకు వస్తున్నాయి. ఇంత డబ్బు వస్తుందని వారు కూడా ఊహించి ఉండరు. కానీ రాష్ట్రంలో ప్రజలు నివాసముండే గ్రామాలు, పట్టణాల (స్థానిక ప్రభుత్వాల) మాత్రం రాష్ట్రప్రభుత్వాలు నిధులు పంపిణీ చేయటం లేదు. ఒక్కో పౌరునిపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చులో వెయ్యికి ఒక్క రూపాయి కూడా మండల, జిల్లా, పంచాయతీలకు చేరటం లేదు. రూ. 29,968 తన చేతిలో పెట్టుకుని, కేవలం రూ. 32 స్థానిక ప్రభుత్వాలకు ఇస్తోంది. స్థానిక ప్రభుత్వాల్లో అవినీతి జరుగుతోంది అంటూ ఆరోపణలు చేస్తూ తాము పత్తిత్తుల మన్నట్టు రాష్ట్ర పాలకులు మాట్లాడుతున్నారు. సురాజ్య యాత్రలో ఈ విషయాల్ని జేపీ చాలా వివరంగా తెలియ చెబుతున్నారు. ఈ దేవతా వస్త్రాల కథను చెబుతున్నారు. స్థానిక ప్రభుత్వాలలో అవినీతి జరిగితే కఠిన చర్యలు తీసుకోండి, పదవులు ఊడబీకండి, ఆస్తులు జప్తు చేయండి, అందుకోసం జిల్లాకో అంబుడ్స్‌మన్‌ని ఏర్పాటు చేయండి.. అంతే తప్ప అక్కడేదో అవినీతి జరుగుతుందని, మీరేదో పత్తిత్తులని మాత్రం నటించకండి, దేశాన్ని నాశనం చేయకండి అని పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలను చైతన్యపరుస్తున్నారు. స్థానిక ప్రభుత్వాల సాధికారతకు 50శాతం నిధుల్ని స్థానికంగా ఖర్చు చేసుకునేలా కేటాయించాలని డిమాండ్ చేశారు.

### రైతుల కడగండ్లు ప్రకృతి శాపం కాదు.. పాలకుల పాపమే

వ్యవసాయంలో నష్టాలు రావడానికి కారణం "ప్రకృతి శాపం కాదు పాలకుల పాపమేనని" జేపీ సురాజ్య యాత్రలో స్పష్టంచేశారు. ప్రకృతి కరుణించినా పాలకుల దుర్నీతి, దుర్మార్గపు విధానాల వల్ల రైతులు ఎలా నష్టపోతున్నారో సోదాహరణంగా వివరించారు. ఎగుమతులకు గండికొడుతూ, పప్పుదినుసులు, నూనెగింజల దిగుమతులను ప్రోత్సహిస్తూ లక్షల కోట్ల రూపాయల మేర రైతుల ఆదాయానికి ఎలా గండికొడుతున్నారో తెలియచెప్పారు. నిల్వ సదుపాయాలు, వ్యవసాయాధారిత పరిశ్రమలు, మార్కెట్ జోక్యానికి ధరల స్థిరీకరణ నిధి, రైతులు కట్టే పన్నులను సద్వినియోగం చేయాల్సిన తీరు వంటి అంశాలపై రైతుల్లో అవగాహన

## ఆత్మహత్యల రాజకీయాలకు బలికావొద్దు, వాటిపై అతిగా చర్చించొద్దని సమాజానికి జేపీ విజ్ఞప్తి

ఆదోని పత్తి మార్కెట్‌లో జరిగిందీ ఘటన. ఇరవై ఏళ్ల పత్తి రైతు నర్సప్ప జేపీ దగ్గరికి వచ్చి మూడెకరాలలో తను పత్తి పంట వేశానని, తీరా మద్దతు ధర కూడా రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన డబ్బులో సగం పత్తి తీయటానికి, మార్కెట్‌కు తేవటానికే సరిపోయిందన్నారు. ఈ డబ్బుతో ఇంటికెళితే షావుకారు అప్పు సగం కూడా తీరదన్నారు. గతంలో పొలంలో బోర్లు వేసి నీటి సౌకర్యం కల్పించటానికి రూ. 10లక్షలు అప్పు అయిందని, అది తీర్చడానికి తనకున్న ఐదెకరాలలో రెండెకరాల్ని ఇప్పటికే అమ్మేశానని తెలిపారు. పిల్లల పేర మూడు లక్షలు డిపాజిట్ చేశానన్నారు. ఇక తనకు ఆత్మహత్యే శరణ్యమన్నారు. నర్సప్ప మొహంలో భయం, ఆత్మహత్య లక్షణాల్ని గమనించిన జేపీ.. వెంటనే వెన్ను తట్టి ఆత్మహత్య రాజకీయాలకు బలికావద్దని హితవు పలికారు. అప్పు ఎగ్గొట్టయినా బతుకుగానీ, ఆత్మహత్య వద్దని బోధించారు. నర్సప్పకు మంచి కౌన్సెలింగ్ ఇప్పించాలని పక్కనున్న స్థానిక రైతులను కోరారు.

ప్రపంచంలో ఆత్మహత్యల పర్సంటేజీ దేశాన్ని బట్టి మారుతుంటుందని, ఆత్మహత్యల అంశాన్ని బహిరంగంగా, అతిగా చర్చించటం ప్రమాదకరమని సమాజం, మీడియానుద్దేశించి జేపీ అన్నారు. ఆత్మహత్యలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించవద్దని, కారణాలను అన్వేషించి పరిష్కారాలను చూపాలని అన్నారు. అందరికీ ఎదిగే అవకాశాలనందించే రాజకీయం, పాలన కోసం కృషి చేయాలన్నారు.

పెంచారు. వరి పంట మీదే ఆధారపడకుండా ఇతర పంటలూ వేయాలని, ఆదాయం లక్ష్యంగా ఆలోచనతో వ్యవసాయం చేయాలని సూచించారు. డిమాండ్-సప్లయ్ చెయిన్‌లో దళారీలను తగ్గిస్తే రైతులకు ఆదాయం భారీగా ఎలా పెరుగుతుందో తెలియచెప్పారు. సురాజ్య ఉద్యమం చూపిన మార్గంలో వ్యవసాయ ఆదాయం పెరిగితే భూమి ఉన్న రైతులతోపాటు కౌలురైతులకు కూడా ఎంతో లాభం జరుగుతుంది.

### రిజర్వేషన్లు పరిహారమే తప్ప పరిష్కారం కాదు

దళితులు, పేదల అభ్యున్నతికి విద్య ఒక్కటే పరిష్కారమని, రిజర్వేషన్లు పరిహారమేగానీ పరిష్కారం కాదని జేపీ పలు సురాజ్య సభలలో స్పష్టంచేశారు. రిజర్వేషన్లపై ప్రశ్నలేని యువజన సురాజ్య సభ ఒక్కటి కూడా లేదంటే అతిశయోక్తి కాదు. ఒకరికి లాభం వస్తే ఇంకొకరికి నష్టం తప్పదు అనే జీరోసమ్ గేమ్ ఆడుతూ రాజకీయ పార్టీలు ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నాయని చెబుతూ రిజర్వేషన్లలో విన్-విన్ పరిష్కారాన్ని వివరించారు. రిజర్వేషన్లు పొందే కులాల్లో స్థితిమంతులను కోటాలో నుంచి తప్పించటం, తద్వారా ఆ కులాల్లోనే దిగువన ఉన్న వారికి లబ్ధిని చేకూర్చటం, గ్రామీణ పేదలు ఏ కులంలో ఉన్నా వారి పిల్లలకు అదనంగా మార్కులు కలపటం వంటి పరిష్కారాల్ని ప్రతిపాదించారు. వీటిపై చర్చించి అత్యధికులకు ఆమోదయోగ్యమైన రీతిలో రిజర్వేషన్లను సంస్కరించటమొక్కటే సరైన మార్గమని, అంతిమంగా సరైన చదువు అందకుండా రిజర్వేషన్లు ఎన్ని రకాలుగా అందించినా ప్రయోజనముండదని స్పష్టం చేశారు.

### నేరమూ శిక్ష

ప్రభుత్వాలు చేయాల్సిన మొట్టమొదటి పని చట్టబద్ధపాలనని, ఈ మొదటి బాధ్యతలోనే నూటికి 20 మార్కుల కంటే ఎక్కువ పాలకులకు రావని జేపీ పలు సురాజ్య సమావేశాలలో సాక్ష్యాధారాలతో వివరించారు. దేశవ్యాప్తంగా కోర్టుల్లో శిక్షల శాతం ఎంత అనాగరికంగా ఉందో తెలియచేశారు. పోలీసులు అప్రజాస్వామికంగా దాష్టీక మార్గాన్ని అనుసరించటం వల్ల పలువురు అమాయకులు శిక్షలు అనుభవిస్తున్నారన్నారు. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ బాలికలకు భద్రత కరువవుతోందన్నారు. బలమైన కుటుంబ వ్యవస్థ లేకుంటే ఈ పాటికే మనదేశం కల్లోలమై ఉండేదని, పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో ముమ్ముందు భద్రత పెను సమస్యగా మారుతుందని హెచ్చరించారు. ఇందుకోసం స్థానిక కోర్టుల ఏర్పాటు సహా పలు చర్యల్ని ప్రభుత్వాలు తీసుకునేలా పౌరులు పోరాడాలన్నారు.

ఆలస్యంగానైనా ఈ సమస్యలపై స్పందించకపోతే మరో పదేళ్ల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో, దేశంలో సంక్షోభం తీవ్రతరమవుతుంది. రాబోయే ఉద్యోగాల్లో 70శాతం ఎలా ఉంటాయో కూడా ఎవరూ చెప్పలేని పరిస్థితి. అందుకే నిరాశను, ఉదాసీనతను వీడి పరిష్కారం కోసం నిలబడదాం, కలబడదాం, హక్కుల్ని సాధించుకుందాం అని సురాజ్య ఉద్యమం పిలుపునిస్తోంది. ★

# (మీడియాలో) 'కీ' కామెంట్లు!

■ అంతకుమించి తెలుగువారికి తలవంపులు తెచ్చిన పరిణామం కూడా ఉంది. 'అమ్మా! ఇవాంకా! నీవు మా పేటలకు, వీథులకు పర్యటనకు వస్తే అయినా, వసతులు, రోడ్లు మెరుగుపడతాయేమోనని ఆహ్వానిస్తున్నాం' అని మొరపెట్టుకోవలసి వచ్చిందంటే ఒక స్వతంత్ర దేశ, రాష్ట్రాల పాలకులు సిగ్గుపడవద్దా! ఇందుకు ఇవాంకా ట్వీట్ ద్వారా స్పందించిన తీరు ఏలా ఉంది? 'మీ రోడ్ల గురించి నేను ప్రధాని మోదీతో మాట్లాడతా'నని.

– ఏబీకే ప్రసాద్, సీనియర్ సంపాదకులు

■ కాంగ్రెస్ మొదటి నుండి 'గాంధీ' కుటుంబం ఆధారంగా పనిచేస్తున్న పార్టీ. బీజేపీ కూడా వ్యక్తులు కేంద్రంగా పనిచేసే పార్టీగా మారిపోతోంది. నిజంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ కార్యకర్తల ద్వారా ఎన్నుకోబడే నాయకుల మూలంగా పనిచేసే రాజకీయ పార్టీ అనేది మనదేశంలో ఒక్కటి కూడా లేదంటే అతిశయోక్తి కాదు. జాతీయ పార్టీల పరిస్థితి ఇలా ఉంటే ఇక ప్రాంతీయ పార్టీల పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా ఉన్నది. ప్రాంతీయ పార్టీల్లో సంస్థాగత ఎన్నికలు కూడా అధినాయకత్వ కనుసన్నల్లో జరుగుతాయి. అందుకే అధినాయకుల కొడుకులు, కోడళ్లు, అల్లుళ్లు, మేనమామలు, మేనత్తలు కీలక పదవులు చేపట్టి బాధ్యత లేని అధికారాన్ని అనుభవిస్తున్నారు. రాజకీయ పార్టీలో సామాన్య కార్యకర్తలకు విలువ లేకుండా పోయింది. అన్ని రాజకీయ పార్టీలూ ఇదేవిధంగా వ్యవహరించటం వలన కేంద్ర ఎన్నికల సంఘం ఈ విషయంలో చేతులు ముడుచుకుని కూర్చోక తప్పటం లేదు. డైనాస్టీ రాజకీయాలు తనకు గిట్టవని గొప్పగా ప్రకటించిన రాహుల్ గాంధీ చివరకు డైనాస్టిక్ రాజకీయాల ఆధారంగానే పార్టీ అధ్యక్షుడిగా ఎన్నిక కావటం మన రాజకీయ నాయకుల భావదారిద్ర్యానికి అద్దం పడుతోంది.

– కె. కైలాష్, సీనియర్ పాత్రికేయులు

**■ నిశ్శబ్దం ఈ సమాజానికి పట్టిన పెద్దజబ్బు. దాన్ని వదిలించుకుని ప్రతి ఒక్కరూ మార్పుకి నాంది పలకాలి. ఇంతకాలం మాట్లాడనందుకు నేను సిగ్గుపడుతున్నాను.**

**- ప్రకాష్‌రాజ్, సినీనటుడు**

■ భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో కంటే గుజరాత్‌లో ప్రజల ఆరోగ్య స్థితిగతులు ఏమంత మెరుగ్గా లేవు. తక్కువ బరువు మూలంగా ఇటీవల అహ్మదాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో 18మంది పిల్లలు మరణించారు. రాష్ట్రంలో ఇతర చోట్ల ఆస్పత్రుల్లో పరిస్థితులు బాగాలేనందువల్ల వారిని అక్కడికి తరలించవలసి వచ్చింది. అక్కడ మరణిస్తున్న పిల్లల్లో అధిక సంఖ్యాకులు పుట్టుకతో వచ్చిన లోపాల వల్ల, డయేరియా, పోషకాహార లోపం వల్ల మరణిస్తున్నారు. ప్రాథమిక విద్య, ప్రాథమిక వైద్యం, పేద ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వారి జీవనప్రమాణాలు పెరగటం మొదలైన వాటి గురించి పట్టించుకోలేని ప్రభుత్వం ఏ అభివృద్ధి నమూనాను చేపట్టినా.. అది ఉట్టిని ఎగిరి అందుకోలేని వారు స్వర్గాన్ని అందుకోవాలని ప్రయత్నించినట్లే అవుతుంది. మోదీనామిక్స్, గుజరాత్ నమూనా గురించి అత్యుత్సాహం ప్రదర్శించినవారున్నారు. ఇప్పుడు అసలు అభివృద్ధి నమూనా గురించే చర్చ జరగాల్సిన ఆవశ్యకత కనిపిస్తున్నది.

- ఎ.కృష్ణారావు, సీనియర్ జర్నలిస్టు

(కర్టెసీ: సాక్షి, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, సోషల్ మీడియా)

# సైన్స్ కాంగ్రెస్‌కు సిద్ధమవుతున్న ఓయూ

శతాబ్ది ఉత్సవాల అనంతరం మరో కీలక కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ సమాయత్తమవుతోంది. 2018 జనవరి 3 నుంచి 7వరకు 'ఇండియన్ సైన్స్ కాంగ్రెస్' సదస్సును నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. నిధులు సకాలంలో విడుదల కాకున్నా.. సైన్స్ కాంగ్రెస్‌ను ఎలాగైనా విజయవంతంగా నిర్వహించాలని వర్సిటీ వర్గాలు కృతనిశ్చయంతో ఉన్నాయి. శతాబ్ది ఉత్సవాలు ప్రారంభించిన 'ఏ' మైదానంలోనే సదస్సుకు వేదిక ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. సామాన్యులకు సైన్స్ ఫలాల్ని అందించటం ఈసారి సదస్సు లక్ష్యం. ప్రారంభ సమావేశం తర్వాత వర్సిటీల్లోని పలువిభాగాల్లో అయిదు రోజులపాటు ఈ దిశగా చర్చాగోష్టులు జరగనున్నాయి. 105వ ఇండియన్ సైన్స్




కాంగ్రెస్‌ను ఒడిషాలో నిర్వహించాలని తిరుపతిలో జరిగిన 104వ సదస్సులో నిర్ణయించారు. ఓయూకి అవకాశమివ్వాలని వర్సిటీ వీసీ చేసిన వినతి మేరకు సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఐఎస్‌సీఏ) సానుకూలంగా స్పందించింది. ప్రధాని ప్రారంభించే ఈ సదస్సుకు నోబెల్ విజేతలతోపాటు 200మందిదాకా విదేశీ శాస్త్రవేత్తలు, వేలాది స్వదేశీ శాస్త్రవేత్తలు, పరిశోధకులు వస్తారని అంచనా.

# విషం తింటున్నాం.. అన్నీ కల్తీయే!

నిత్యం విషమే తింటున్నాం, మన పిల్లలూ ఈ విషాన్నే తినాల్సి వస్తోంది. పండ్లే కాదు, పాలు, పెరుగు, పంచదార, ఉప్పు, బియ్యం.. ఇలా అన్నీ కల్తీయే. ఆహార కల్తీకి అడ్డుకట్ట వేయటానికి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి? కోర్టులో విచారణకు వచ్చినప్పుడు మాత్రం అది చేస్తున్నాం, ఇది చేస్తున్నాం అని చెప్పటం తప్ప పట్టించుకోవటం లేదు" అని హైకోర్టు ఓ 'పిల్' విచారణ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను తీవ్రంగా దుయ్యబట్టింది.

# కార్పొరేట్ రాజకీయాలకు తెలుగును బలిచేయొద్దు

మాతృభాష తెలుగును నిర్లక్ష్యం చేయటం తగదని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జేపీ అన్నారు. తెలుగు పరిరక్షణకు విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఫణిశయనసూరి సత్యాగ్రహ దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. తెలుగు భాష అమలుచేయటానికి ప్రభుత్వం ఆలోచించటం చూస్తుంటే, కార్పొరేట్ రంగం ఏ విధంగా ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తోందో అర్థమవుతోందన్నారు. ప్రాథమిక స్థాయి వరకూ మాతృభాషలో చదువుంటేనే విషయ పరిజ్ఞానం, ఇతర భాషలు పట్టుబడతాయన్నారు.



# భాగస్వాములతో సంప్రదింపులకు ఆర్థిక సంఘం నిర్ణయం

కేంద్ర-రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీకి ఏర్పాటైన 15వ ఆర్థిక సంఘం రాజ్యసభ మాజీ సభ్యుడు ఎన్‌కే సింగ్ నేతృత్వంలో ఇటీవల సమావేశమైంది. సంఘం సభ్యులు శక్తికాంతదాస్, అనూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. విధివిధానాలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడానికి వీలుగా వివిధ కేంద్ర మంత్రిత్వశాఖలు, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతి రాష్ట్రానికి చెందిన స్థానిక ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలతో సాధ్యమైనంత త్వరగా సంప్రదింపుల ప్రక్రియను మొదలుపెట్టాలని నిర్ణయించారు. జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ పరిశోధనా సంస్థల నుంచి విశ్లేషణాత్మక పత్రాలు తీసుకోవాలని తీర్మానించారు. ఆర్థికరంగంలో విశేషానుభవం ఉన్న మేధావుల సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. జన్‌పథ్‌లోని జవహర్ వ్యాపార్ భవన్‌లో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు కూడా కమిషన్ ఆమోదం తెలిపింది. ★










'పరిపాలన, రాజకీయంలో నూతన
పోకడల ఆవశ్యకత' పై కోచిలో
సెంటర్ ఫర్ పబ్లిక్ పాలసీ రీసెర్చి
(సీపీపీఆర్) 15వ త్రైమాసిక
ప్రసంగం చేస్తున్న లోక్‌సత్తా
వ్యవస్థాపకుడు
డా॥ జయప్రకాష్ నారాయణ్



Posting Date 22-12-2017

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2016-18 Published on December 16th 2017



HAPPY New year

## సురాజ్య ఉద్యమంలో పాలుపంచుకోండి...

## 2018ని ఆనందమయంగా మార్చుకోండి

Join and Participate: www.youthforbetterindia.com ; www.citizensforbetterindia.com

Book-Post
PRINTED MATTER

If not delivered please return to:

Lok Satta Times
Tulips Apartment,
6-3-655, Flat.No. 407,
Behind Civil Supplies Office,
Somajiguda
Hyderabad- 500082

To

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad